జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 10 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 63 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:54 AM , సూర్యాస్తమయం : 06:37 PM. దిన ఆనందాది యోగము : కాలయోగము , ఫలితము: అవమానములు, పనికిరాని వాళ్ళ పరిచయాలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఏ రాష్ట్రాన్ని బలవంతం చేయలేం

- ఎన్ఈపీ అనేది సంకటమైన సమస్య
- జాతీయ విద్యా విధానంపై సుప్రీం వ్యాఖ్యలు
- పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,మే9(ప్రజాజ్యోతి): జాతీయ విద్యా విధానం- 2020 అమలుచేయాలని

మిగతా1 2లో..

## శంషాబాద్ విమనాశ్రయానికి బెదిరింపులు

భద్రత కట్టుదిట్టం.. తనిఖీలు

తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

హైదరాబాద్,మే9(ప్రజాజ్యోతి): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో

మిగతా 2లో..

# బరితెగింపు

## రాత్రివేళ మరోమారు పాక్ దాడులు

### సరిహద్దుల నుంచి డ్రోన్ దాడులు
### డ్రోన్స్ నిర్వీర్యం చేస్తోన్న భారత్
### పలు ప్రాంతాల్లో పూర్తిగా బ్లాకౌట్
### 400 డ్రోన్లతో పాకిస్థాన్ దాడులు

భారత సరిహద్దుల్లో దాడులకు పాకిస్థాన్ తెగబడుతోంది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదంపై పోరు తలపెట్టిన భారత్‌ను ఇబ్బందిపెట్టేందుకు పాకిస్థాన్ దాడులకు దిగింది. అందులోభాగంగా జమ్మూకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా సరిహద్దు ప్రాంతాల్లో దాడులకు ఉపక్రమించింది. అయితే, భారత సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. దీనిపై భారత ఆర్మీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఉధంపుర్, సాంబా, జమ్ము, అఖ్నూర్, నగ్రోటా, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో పాక్ దాడి చేసిన 50 డ్రోన్లను భారత ఆర్మీ కూల్చేసింది. జైసల్మేర్‌లోనూ డ్రోన్లతో పాక్ చేసిన దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టింది.

- 36 ప్రదేశాల్లో చొరబాటుకు యత్నం
- సరిహద్దుల వెంబడి మోగిన సైరన్లు
- సాంబా సెక్టార్‌లో కాల్పులు, పేలుళ్లు
- పూంచ్, తంగ్ధర్ సెక్టార్లలో పాక్ కాల్పులు
- ఆర్మీ హెడ్ క్వార్టర్స్, విమానాశ్రయాలు లక్ష్యం
- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- గురుద్వారాలపైనా దాడులకు యత్నం
- అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం
- పాక్కు కోలుకోలేని నష్టాం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి
- అధికారులతో అమిత్ షా చర్చలు
- సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు
- ఆర్మీ చీఫ్‌కు పూర్తి అధికారాలు
- రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ



న్యూఢిల్లీ,మే9(ప్రజాజ్యోతి): పాకిస్తాన్ వక్రబుద్ధి మారలేదు. చీకటి కాగానే మరోసారి డ్రోన్ దాడులకు తెగబడింది. వరుసగా రెండో రోజు డ్రోన్ దాడులకు తెగబడింది. జమ్మూ, సాంబ, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో డ్రోన్ దాడులకు పాల్పడినట్టు జాతీయ మీడియా పేర్కొంది. వాయుసేన సమర్థంగా తిప్పికొట్టినట్టు తెలిపింది. ఇప్పటికే జైసల్మేర్, అంబాలా, పంచకుల ప్రాంతాల్లో బ్లాక్ అవుట్ కొనసాగుతోంది. మరోవైపు దాడులను ఉపేక్షించేది లేదని భారత్ ఇప్పటికే హెచ్చరికలు చేసింది. ఇదిలా ఉంటే జమ్మూ కశ్మీర్‌లో పూర్తిగా బ్లాక్ అవుట్ కొనసాగుతోంది. ఈ మేరకు ఆ రాష్ట్ర సీఎం ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు. నగరం మొత్తం సైరన్ల మోత వినిపించిందని తెలిపారు. తాను ఉన్న ప్రాంతంలో ఫిరంగి పేలిన శబ్దం, పేలుళ్లు వినిపిస్తున్నాయని ట్వీట్ చేశారు. జమ్మూ ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని ఆయన కోరారు. రాబోయే కొన్ని గంటల పాటు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. అలాగే వదంతులను నమ్మొద్దని,

మిగతా 2లో..

## పాక్, భారత్ మధ్య సింధూ జలాల ఒప్పందం

మాది సహాయక పాత్ర మాత్రమే ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు బంగా

న్యూఢిల్లీ,మే9(ప్రజాజ్యోతి): భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. దాయాదిని అన్ని వైపుల నుంచి దిగ్బంధిస్తోన్న కేంద్ర ప్రభుత్వం.. సింధుజలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.. దీనిపై తాజాగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా స్పందించారు. ఈ ఒప్పందం విషయంలో ప్రపంచబ్యాంక్ జోక్యం చేసుకొని సమస్యను ఎలా పరిష్కరిస్తుందనే దానిపై ఊహాగానాలు అర్థం లేనివని అన్నారు.

మిగతా 12లో..

## అమల్లోకి పౌర రక్షణ చట్టం

అన్ని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు

న్యూఢిల్లీ,మే9(ప్రజాజ్యోతి): పాకిస్తాన్ తో ఉద్రిక్తతలు పెరుగుతూండటంతో భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా 1968 పౌర రక్షణ చట్టం మరియు నియమాల ప్రకారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పౌర రక్షణ చర్యలను పెంచాలని ఉత్తర్వులు జారీ చేసింది. అత్యవసర సేకరణ కోసం పౌర రక్షణ నియమాల కింద అత్యవసర అధికారాలను ఉపయోగించాలని సూచించింది.

మిగతా 12లో..



## త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలపై ఆరా

తక్షణ చర్యలకు సీఎస్‌లకు హోంశాఖ లేఖ



న్యూఢిల్లీ,మే9(ప్రజాజ్యోతి): భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ

మిగతా 12లో..

## డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

- సీఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం



హైదరాబాద్,మే9(ప్రజాజ్యోతి): పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా

మిగతా 12లో..

## యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

### నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
### తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సిఎం, డిప్యూటి సిఎంలు
### కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటన



న్యూఢిల్లీ/అమరావతి,మే9(ప్రజాజ్యోతి): భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏ-కై-క సంతానం కావటం గమనార్హం. వీర జవాన్ మురళీ నాయక్ మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు

మిగతా 2లో..

## సమర్థంగా ఎదుర్కొంటున్న ఆకాశ్ తీర్

100 పాక్ డ్రోన్లను నిర్వీర్యం చేసిన రక్షణ కవచం..!

న్యూఢిల్లీ,మే9(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్తాన్ కక్షతో భారత్ పైన విరుచుకుపడుతోంది. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామాలు, పౌరుల నివాసాలు, అలాగే పట్టణ ప్రాంతాల పైన గగనతల దాడులు చేసేందుకు తెగబడుతోంది. ప్రతీకారం కోసం రగిలిపోతున్న పాకిస్తాన్ సేనలు ఇష్టం వచ్చినట్లు భారత భూభాగాన్ని టార్గెట్ చేస్తూ డ్రోన్లు క్షిపణి దాడులు చేస్తున్నారు. అయితే పాకిస్తాన్ ఎన్ని కుతంత్రాలు చేసినా భారత్ మాత్రం తన అత్యాధునికమైనటువంటి రక్షణ వ్యవస్థతో, పాకిస్తాన్ ప్రయత్నాలను తుత్తునీయలు

మిగతా 2లో..



## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్హైదరాబాద్, మే9(ప్రజాజ్యోతి): తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్- ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా

మిగతా 12లో..

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

యుద్ధంలో నా సేవలు అందిస్తా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్,మే9(ప్రజాజ్యోతి): పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక- వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కుందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన

మిగతా 12లో..

## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

- నేడు గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్న సుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం
- ఉద్రిక్తతల మధ్య అందాల పోటీలు
- భారీగా భద్రతా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- పలు ప్రాంతాల్లో గస్తీ తీవ్రతరం

హైదరాబాద్,మే9(ప్రజాజ్యోతి): మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం

మిగతా 12లో..



# సంపాదకీయం

## యుద్ధానికి కాలుదువ్విన పాక్.. పీచమణచాల్సిందే !

పాకిస్తాన్ ఉగ్రవాదానికే జై కొట్టింది. పహల్గామ్ దాడికి ప్రతిగా భారత్ కేవలం ఉగ్రస్థావరాలపైనే దాడికి దిగింది. వందమంది ఉగ్రవాదులను హతమార్చింది. కానీ దీనిని తట్టుకోలేకపోయిన పాక్...భారత్‌పై డ్రోన్ దాడులతో యుద్ధానికి కాలుదువ్వింది.మొత్తంగా ఇప్పుడు భారత్, పాక్‌ల మధ్య యుద్ధం అనివార్యం అయ్యింది. ఉగ్రవాదులను అంతమొందిస్తామని, వారికి అండగా ఉండబోమని ప్రపంచానికి చెప్పాల్సిన పాకిస్థాన్ భారత్‌తో యుద్ధానికి సిద్ధమయ్యింది. ఈయుద్ధం ఇక ఇదే చివరిది కావాలి. పాక్ ప్రపంచపటంలో ఉంటుందా లేదా తేల్చాలి. గతానుభవాల దృష్ట్యా భారత్ గట్టి గుణపాఠం చెప్పాలి. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తే తట్టుకోలేక పోయిన పాక్ భారత పౌరులు లక్ష్యంగా దాడులకు దిగింది. మన రక్షణ దళాలు అత్యంత సమర్థంగా వాటిని తిప్పికొట్టడమే గాకుండా కరాచీకి చెందిన నావల్ బేస్‌పై దాడులు చేసింది. అలాగే లాహోర్ ఎయిర్ బేస్‌ను ధ్వంసం చేసింది. మొత్తంగా ఇది పరిమిత యుద్ధంగా గాకుండా పూర్తిస్థాయి యుద్ధంగా మార్చేలా పాక్ తనకుతాను రంగంలోకి దిగింది. ఓ రకగా భారత్ ఈ అవకాశాన్ని వినియోగించుకుని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను పూర్తిగా మట్టుబెట్టాలి. అప్పుడే దానికి బుద్ధి వస్తుంది. ఉగ్రవాద చర్యలకు భవిష్యత్‌లో పాక్ అండగా నివకుండా ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలి. ఎంత వారించినా.. వద్దన్నా.. కయ్యానికి కాలు దువ్వినటువంటి పాకిస్తాన్ కు ఇప్పుడు చుక్కలు కనబడుతున్నాయి. యుద్ధమంటే ఆషామాషీ కాదని గతంలో అనుభవాలు ఉన్నా...మళ్లీ కాలు దువ్వింది. దీంతో భారత్ దాడులకు పాక్ కకావికలమవుతోంది. భారత్ ప్రతిదాడులతో పాకిస్తాన్ అల్లకల్లోలం గా మారింది. భారత్ దాడులతో పొరుగుదేశం పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయింది. ప్రధాని సహా కీలక నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పరిస్థితి నెలకొంది. భారత్ మెరుపుదాడులతో పాకిస్తాన్ ఆర్మీ క్యాంపుల్లో భయం నెలకొంది. అంతర్జాతీయంగా పాకిస్తాన్‌కు మద్దతు కరువైంది. వద్దని ఎంత వారించినా పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వింది. భారత్ సైన్యం దాడులతో పాకిస్తాన్ ఖంగుతింటోంది. ఈ క్రమంలో అక్కడ ఉన్నటువంటి ప్రజలే ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి పాకిస్తాన్‌లో కనిపిస్తోంది. సరిహద్దుల వద్ద ఉల్లంఘనలకు పాల్పడుతూ గురువారం రాత్రి పాక్ జరిపిన దాడులకు భారత సైన్యం గట్టిగా బదులిచ్చింది. భారత్‌లోని 15 నగరాల్లో ఉన్న సైనిక స్థావరాలపై పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో పెద్దఎత్తున దాడి చేసింది. ఆ దాడుల్ని సమర్థంగా అడ్డుకున్నామని భారత రక్షణ శాఖ ప్రకటించింది. ప్రతిగా లాహోర్ సహా పాక్ చెందిన 9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై భారత్ సైన్యం భీకర దాడులు చేసింది. దాంతో మరింత రెచ్చిపోయిన పాక్ డ్రోన్లు, రాకెట్లతో సరిహద్దుల్లో దాడులకు పాల్పడింది. అయితే భారత్ సైన్యం వాటిని గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేసింది. అలాంటి అధునాతనమైన సిస్టమ్ భారత్‌కు అందుబాటులో ఉంది. కాగా పహల్గాం దుర్ఘటన అనంతరం భారత సరిహద్దులో సవాళ్లను ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌కు బలోచిస్థాన్‌లో మరో ఎదురుదెబ్బ తగిలింది. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఏకంగా పాక్ సైన్యంపై విరుచుకుపడింది. బీఎల్ఏకు చెందిన 'డెత్ స్క్వాడ్' కలత్ జిల్లాలోని మంగోచెర్ నగరాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ప్రభుత్వ కార్యాల యాలు, భవనాలను కూడా తన కంట్రోల్‌లో ఉంచుకుంది. బలోచ్ తిరుగుబాటుదార్లు ఆర్మీ క్యాంపుపై దాడి చేసి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పాక్ తన సైన్యాన్ని భారత్ సరిహద్దుకు తరలిస్తున్న తరుణంలో బలూచ్‌లో ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్న పాకిస్థాన్ తమ దేశంలో టెర్రరిస్టులు లేరని ఇంతకాలంగా బుకాయిస్తోంది. ఈ నేపథ్యంలో యూకేలోని ఇండియా హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి ప్రపంచ దేశాల ముందు కీలక ఆధారాలు తీసుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని టెర్రరిస్టు క్యాంపుల మీద భారత్ జరిపిన దాడుల్లో జైషే ఉగ్రవాది అబ్దుల్ రౌఫ్ అజహర్ చనిపోయాడు. దీంతో అతడితో పాటు– ఇతర టెర్రరిస్టుల అంత్యక్రియలకు అక్కడి ఆర్మీ, సర్కారు అధికారులు హాజరై, నివాళులు అర్పిస్తున్న ఫొటోలను యూకే మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. ఇందులో టెర్రరిస్టుల శవపేటికపై పాక్ జెండాలు కప్పి ఉన్నాయి. దీని ద్వారా ఉగ్రదాడుల వెనుక ఎవరు ఉన్నారు, వాళ్లకు ఇన్నాళ్లూ అండగా ఉంటోంది ఎవరనేది ప్రపంచానికి స్పష్టం చేశారు. టెర్రరిస్టుల వెనుక పాకిస్థాన్ ఉందనే దానికి ఇంతకుమించి మరో ఆధారం మరోటి ఉండదు. దీంతో ప్రపంచం ముందు అడ్డంగా బుక్కయింది.. ఇప్పుడు పాక్ మోహం ఎక్కడ పెట్టుకుంటుందనే వ్యాఖ్యలు వినిపిస్తు న్నాయి. ఆ దేశానికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలను సయితం విరాళా అడుక్కునే పరిస్థితికి పాకిస్తాన్ దిగజారింది. అప్పుల కోసం అంతర్జాతీయ సంస్థలను అర్థిస్తోంది. ఇటు ప్రపంచ బ్యాంకుకు ట్యాగ్ చేయాలంటూ పాక్ పౌరులకు ప్రభుత్వం విజ్ఞప్తులు చేసే పరిస్థితి నెలకొంది. అభివృద్ధి చెందడం పక్కన పెట్టి ఉగ్రమూకలను పెంచి పోషించిన పాకిస్థాన్ ఎంతసేపు భారత్ మీద విషం చిమ్ముదామనే ప్రయత్నిస్తూ వస్తోంది. గతంలో జరిగిన అనేక యుద్ధాల్లో దెబ్బతిన్నా బుద్ధి తెచ్చుకోలేదు. ఏళ్లుగా టెర్రరిజాన్ని పెంచి పోషిస్తూ భారత్ మీదకు వదులుతోంది. అదే ఉగ్రవాదులు ఇటీవల పహల్గాంలో టూరిస్టులను బలిగొన్నారు. దీంతో సహించలేకపోయిన భారత సర్కారు.. ఉగ్రవాదులతో పాటు పాక్‌పై అప్రకటిత యుద్ధం ప్రకటించింది. టెర్రరిస్టులతో పాటు వాళ్లకు అండగా ఉన్న దాయాదిపై ప్రతీకార చర్యలు తీసుకుంటోంది. దీనిని సమర్థించాల్సిన పాక్ తన ఉగ్రవాదాన్ని బయట పెట్టుకుని యుద్ధంలోకి దిగింది. ఈ దెబ్బతో ఇక పాక్‌కు బుద్ధి రావాలి. దానిని నడుం విరిగేలా చేయాలి. మరోమారు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేయాలి. ఈ యుద్ధంతో భారత్ ఇదే విషయం తేల్చితే మనకు భవిష్యత్‌లో మరిన్ని ఉగ్రదాడులకు జరక్కుండా చూసుకోవాలి.

# బరితెగింపు

మొదటిపేజీ తరువాయి..

నిరాదర వార్తలు ప్రచారం చేయొద్దన్నారు. మరోవైపు.. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను అప్పగించింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాక్‌ను భారత్ సమర్థంగా అడ్డుకొంది. ఆ రెండూ విఫలం కావడంతో పాక్ మరో కుతంత్రానికి తెరదీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు– తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలనేదే పాక్ పన్నాగం. దీంతో ఆ దేశానికి అలాంటి అవకాశం ఇవ్వకుండా భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఇందులోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు అధికారం కల్పించింది. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. ఇప్పటి వరకు పలు సందర్భాల్లో –టె–రిటోరియల్ ఆర్మీ సిబ్బంది యుద్ధాల్లో పాల్గొంది. 1962, 1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగానూ సేవలు అందించారు. ఇటీవల కేరళ వరదల్లో స్టార్ నటుడు మోహన్ లాల్ తనవంతు సేవలు అందించిన సంగతి తెలిసిందే. అతడు కూడా ఆర్మీలో భాగమే అయినప్పటికీ.. నిరంతరం సైన్యంతోనే ఉండరు. అవసరమైన సందర్భాల్లో కదన, ప్రకృతి వైపరీత్యాల్లో రంగంలోకి దిగుతారు. –టె–రిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ట పురస్కారాలను అందుకొన్నారు. భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమానాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిని సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి



సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్–పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ– జరిగింది. చొరబాటు– ఘటనలు చోటు–చేసుకుంటు–న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు–పెట్టినట్లు– ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.


PTI

టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి. ఈ జాబితాలో పలువురు సెలబ్రిటీలు కూడా ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సచిన్ పైలట్, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, అభినవ్ బింద్రా.. లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు– ఇతర ప్రయోజనాలు అందిస్తారు. టె–రిటోరియల్ లేదా ప్రాదేశిక ఆర్మీ గురించి సింపుల్‌గా చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్. దేశంలో క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులోని సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. 1948లో భారత టెరిటోరియల్ ఆర్మీ చట్టం ఆమోదించారు. ఆ తర్వాత 1949లో అధికారికంగా ప్రారంభమైంది. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు ఈ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం. వీరంతా రెగ్యులర్

చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ–లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందిని వ్యోమికా సింగ్ తెలిపారు.ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం..

## శంషాబాద్ విమానాశ్రయానికి బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి..

అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, భారత్– పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు– డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు– చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీనగర్, అమృత్‌సర్, జోధ్‌పుర్, చండీగఢ్, రాజ్‌కోట్ వెళ్లే విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు. భారత్–పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011–23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు– రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు– సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719–99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713–87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437–23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493–51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏ రాష్ట్రాన్ని బలవంతం చేయలేం

మొదటిపేజీ తరువాయి..

ఏ రాష్ట్రాన్ని బలవంతం చేయలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్ఈపీని అమలు చేసేలా తమిళనాడు రాష్ట్రానికి ఆదేశాలు ఇవ్వాలంటూ జీఎస్ మణి దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత ధర్మాసనం శుక్రవారం కొట్టివేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ఏ రాష్ట్రాన్ని కూడా ఎన్ఈపీని స్వీకరించాలని సుప్రీంకోర్టు కచ్చితంగా చెపేపలేదని జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వివరించింది.'రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం–2020ని స్వీకరించాలా? వద్దా? అనేది సంకటమైన సమస్య. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ద్వారా సుప్రీంకోర్టు పౌరుల హక్కులను పరిరక్షించడానికి ఆదేశాలు జారీ చేయవచ్చు. జాతీయ విద్యా విధానం 2020 వంటి విధానాన్ని స్వీకరించమని నేరుగా చెప్పలేదు.' అని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, జాతీయ విద్యా విధానానికి సంబంధించి రాష్ట్రం తీసుకునే ఏదైనా చర్య ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తే కోర్టు తప్పకుండా జోక్యం చేసుకుంటుందని వెల్లడించింది.అయితే, జాతీయ విద్యా విధానానికి సంబంధించి రాష్ట్రం తీసుకునే ఏదైనా చర్య ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తే కోర్టు తప్పకుండా జోక్యం చేసుకుంటుందని వెల్లడించింది. ఈ సందర్భంగా పిటిషనర్‌ను ఉద్దేశించి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మీరు ఎవరు? జాతీయ విద్యా విధానంతో మీకు సంబంధం ఏమిటి? ఈ విషయంలో ఎందుకు ఆసక్తి చూపుతున్నారని కోర్టు పిటిషనర్‌ను అడిగింది.తాను తమిళనాడుకు చెందినవాడినని, ఇప్పుడు దిల్లీలో ఉంటున్నట్లు పిటిషనర్ కోర్టుకు తెలిపారు.

# సమర్థంగా ఎదుర్కొంటున్న ఆకాశ్ తీర్

మొదటిపేజీ తరువాయి..

చేస్తోంది. ముఖ్యంగా ఇటీవల పాకిస్తాన్ 2025 మే 8న, భారత సరిహద్దు ప్రాంతాలపై డ్రోన్‌లు, క్షిపణులతో దాడులు జరిపింది. ఈ దాడులను భారత సైన్యం విజయవంతంగా అడ్డుకుంది. ఈ విజయంలో ప్రధాన భూమికగా నిలిచింది భారతదేశ స్వదేశీ వాయు రక్షణ వ్యవస్థ ఆకాశ్ తీర్ కావడం విశేషం. ఆకాశ్ తీర్ అనేది భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అభివృద్ధి చేసింది. ఇది ఆటోమేటెడ్ వాయు రక్షణ నియంత్రణ వ్యవస్థ. ఈ అత్యాధునిక డిఫెన్స్ సిస్టం శత్రు దేశాలకు చెందిన సైన్యాలు గగనతలం నుంచి ఆయుధాలతో దాడి చేసినప్పుడు, ఈ వ్యవస్థ రాడార్‌లు, సెన్సార్లు, క్షిపణి వ్యవస్థల నుండి వచ్చిన డేటాను సమన్వయం చేసి, ఎయిర్ స్ట్రైక్ దాడులను గుర్తించి, వాటిని తిప్పి కొట్టేందుకు సహాయపడుతుంది. ఈ అత్యాధునిక డిఫెన్స్ సిస్టం ను భారతదేశ సరిహద్దుల్లో పొందుపరిచారు. ఈ ఆకాష్ తీర్ వ్యవస్థ వివిధ రాడార్ ల నుంచి వచ్చిన సమాచారాన్ని, అంతా కలిపి క్రోడీకరించి, డేటాను సమన్వయ పరుస్తుంది. తద్వారా శత్రుమూకలు ఎటువైపు నుంచి దాడి చేస్తున్నాయో సైన్యానికి దిశా నిర్దేశం చేస్తుంది. ముఖ్యంగా గగనతలం నుంచి శత్రు సైన్యాలు ఎయిర్ స్ట్రైక్స్ చేసినప్పుడు ఈ వ్యవస్థ ముందుగానే హెచ్చరించి మన సైన్యాలను అలర్ట్ చేస్తుంది. ఇందులోని రియల్–టైమ్ డేటా ప్రాసెసింగ్ ద్వారా డేటాను తక్షణమే ప్రాసెస్ చేసి, శత్రు వాయు దాడులను గుర్తించే వ్యవస్థ ఇందులో ఉంది. ఇది శత్రు గుర్తించిన లక్ష్యాలను ఎదుర్కొనడానికి అవసరమైన ఆదేశాలను సంబంధిత క్షిపణి వ్యవస్థలకు పంపిస్తుంది. అలాగే శత్రు డ్రోన్‌లు, క్షిపణులను సమర్థవంతంగా ఎదర్కొనేందుకు సహాయపడుతుంది. 2025 మే 8న భారత సైన్యం ఆకాశ్ తీర్ వ్యవస్థను ఉపయోగించి పాకిస్తాన్ ప్రయోగించిన అనేక డ్రోన్‌లు, క్షిపణులను విజయవంతంగా అడ్డుకుంది. ఈ విజయంతో ముఖ్యంగా జమ్మూ, పంజాబ్, రాజస్థాన్, కాశ్మీర్ లోని పలు ప్రాంతాలు, శత్రు దేశం దాడుల నుండి కాపాడుకునేందుకు సహాయపడింది.



# పీడీపీ ద్వారా మిరప రైతులకు మద్దతు

న్యూఢిల్లీ,మే9(ప్రజాజ్యోతి): తెలంగాణ మిరప రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ముందస్తు జోక్యంతో మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం లోని పీడీపీద్వారా తెలంగాణలోని మిరప రైతులకు మోడీ ప్రభుత్వం మద్దతు అందించింది.

మిరప రైతులు సాగు ఖర్చు కంటే తక్కువ ధరకు పంటను అమ్మాల్సి రావడంతో, ఈ అంతరాన్ని పూడ్చడానికి ఈ మద్దతు ధరను ఇవ్వనున్నారు. %వీ×ూ% మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ పథకం తెలంగాణలో అమలు చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. అవసరమైన చర్యలు ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ శాఖను ఆదేశించింది. తెలంగాణలో మిర్చి రైతుల నష్టాలను ఆపడానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఏప్రిల్ 4న కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. ఖమ్మం, మహబూబాబాద్, జోగులాంబ గద్వాల్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మిర్చి అధికంగా పండుతుంది. కానీ ప్రస్తుతం, ఈ రైతులు తమ ఉత్పత్తి ఖర్చు కంటే తక్కువ ధరకు మిరపకాయలను అమ్ముకోవాల్సి వస్తోందని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కూడా ఒక అభ్యర్థన వచ్చింది.ఈ నేపథ్యంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అంచనా వేసిన మిరప ఉత్పత్తి 6,88,540 మెట్రిక్ టన్నులలో 1,72,135 మెట్రిక్ టన్నులను (అంటే 25 శాతం) రక్షించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చు మధ్య వ్యత్యాసాన్ని కవర్ చేస్తారు. %వీ×ూ% కింద మిరపకాయ రేటు క్వింటాలుకు రూ.10,374గా నిర్ణయించబడింది. ప్రారంభంలో, రాష్ట్ర ప్రభుత్వం ఈ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50–50 శాతం ఆర్థిక భారాన్ని భరిస్తాయి. కొంతమంది బ్రోకర్లు క్వింటాలుకు రూ.5,000 నుండి రూ.6,000 వరకు చాలా తక్కువ ధరకు రైతుల నుండి మిర్చిని కొనుగోలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేరాయి. ఈ కేసులలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్దిష్ట చర్య తీసుకోలేదు. అందువల్ల, కిషన్ రెడ్డి ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆమోదించబడిన %ూూావీజ% (వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీ) మార్కెట్ల ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించే రైతులకు మాత్రమే ఈ పథకం ప్రయోజనం లభిస్తుంది. ఈ పథకం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రారంభించిన విస్తృత చొరవ ప్రధాన మంత్రి అన్నదాత ఆయ సంరక్షణ అభియాన్ (%ూవీ–ూూూనాూ%)లో భాగం. మార్కెట్ ధరలు పడిపోవడం వల్ల కలిగే నష్టాల నుండి రైతుల ఆదాయాన్ని రక్షించడం దీని లక్ష్యం.

**AFFIDAVIT**

I, Thanneeru Prameela D/o Kunchala Subbarao, Age: 45 years, Occ: Housewife, R/o Somarajupalle Vlg. Mdl. Singarayakunda, Dist. Prakasham presently R/o New Housing Board Colony Adilabad do hereby solemnly affirm & state on oath as under:
1) That, Iam the deponent herein and hence will acquainted with the facts.
2) That, Iam registered owner of Plot No. 73 vide Registered Sale Deed Document No. **5277/2023** Registered at JSRO Adilabad, Dist. Adilabad, but the **Link Deed Document No. 3593/2007** dated 27-07-2007 has been lost by me while I was taking Xerox of above document at Xerox shop at Dasnapur village, I searched every where but in vain and now it is beyond recovery. Now Iam in need of Certificate for Loss of Link Deed Document No. 3593/2007 to avail Loan.
Therefore, I request kindly issue **Certificate** for loss of Link Deed Document No. **3593/2007** to me and oblige me.
The contents of the above affidavit are true and correct to the best of my knowledge, information and belief, if anything is found to be incorrect or false, I will be held liable for prosecution.
Hence the affidavit.

# యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

మొదటిపేజీ తరువాయి..

ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మురళి నాయక్ మృతి చెందడంతో వీర జవానుకు పలువురు నేతలు నివాళులర్పించారు. ఎపి డిప్యూటి సిఎం శుక్రవారం పోస్టు పెడుతూ ...ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

**CHANGE OF NAME**

I, FATIMA W/O MUBARAK BIN AMAR SARRAN (old name) born on 19-01-1955 at Jainoor earlier was Holding Passport No. S7774695, DT: 28-11-2018 hereby Changing my Name and henceforth in future I would be known as RAYEES SULTANA W/O MUBARAK BIN AMAR SARRAN (new name) H.No.8-1-402/A/17, AGN Colony, near: seven tombs, shaikpet, Hyderabad-500104, Telangana State.

DECLARANT.
RAYEES SULTANA
W/O MUBARAK BIN AMAR SARRAN
Place: Hyderabad
Date: 09-05-2025

# పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధిని సమూలంగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం



- రైతులు సకాలంలో గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్ ను పశువులకు వేయించి వ్యాధి సమూల నిర్మూలన కోసం కృషి చేయాలి.
- ప్రతి ఆరు మాసములకు ఒకసారి గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్ వేయించాలి.
- బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్
- డాక్టర్ విజయ ప్రవీణ్.



**రాయపర్తి, మే 9, ప్రజా జ్యోతి :** పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్ ను రైతులు సకాలంలో వేయించి వ్యాధి నివారణ కోసం కృషి చేయాలని బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విజయ ప్రవీణ్ కోరారు. శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమంలో భాగంగా స్థానిక పశు వైద్య శాలలో ఏర్పాటుచేసిన గాలి కుంటు వ్యాధి వ్యాక్సినేషన్ శిబిరాన్ని పర్యవేక్షణ అధికారిని వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విజయ ప్రవీణ్, వరంగల్ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం బాలకృష్ణ, డాక్టర్ నాగమణి ఏడి గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్ లో భాగంగా వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగాఎఫ్ .ఎం. డి ముక్త్ యోజన పథకంలో భాగంగా 2030 వరకు గాలికుంటు వ్యాధిని సమూలంగా నివారించడానికి ప్రతి ఆరు మాసములకు ఒకసారి ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుంది అని కావున మండల ప్రజలందరూ దీనిని సకాలంలో ఉపయోగంచుకోగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిని డాక్టర్ వి శృతి మరియు పశు వైద్య సిబ్బంది మక్బుల్, వెంకటయ్య, సుమన్ జిత్ర , గణేష్, కపిల్ పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలి





**వాంకిడి, మే 09(ప్రజా జ్యోతి) :** కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలనీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు వాంకిడి మండల అధ్యక్షులు గుర్నులే నారాయణగ ఆధ్వర్యంలో యూవజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ బలోపేతం చేయడానికి గ్రామానికి ధాబా, సవాతి, డొడ్డిగూడ, చిచ్చుపల్లి,నావేదరి, గ్రామలలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కమిటీ నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొడప మారుతీ, బీసీ సెల్ అధ్యక్షులు బెండరే కృష్ణ జి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్రే అశోక్, ఆత్రం బిర్షవ్,మహేందర్, పూర్ణంగీ గంగారాం, సెండే సుధాకర్,మాజీ సర్పంచ్, గ్రామ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చెన్నారావుపేట మే9( ప్రజా జ్యోతి) :** చేన్నరావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం మొత్తం 107000/- రూపాయాల విలువ చేసే 3 చెక్కులు నేరుగ లబ్దిదారులకు చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్ పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారుల వివరాలు, పెండ్లి దేవేంద్ర 38000 ,అమడగాని కుమారస్వామి 25000, శీలం శంకర్ 44000 వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న సందర్భంలో వాటిని ముఖ్యమంత్రి సహాయనిధి ఆఫీసు వారు పెద్ద మనసుతో అనారోగ్యం గా ఉన్న కుటుంబాలను ఆదుకోవాలి అనే ఉద్దేశంతో చెక్కులను మంజూరు చేసి పంపగా వాటిని ఈరోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కడుదూరి సంపత్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్ ఉప సర్పంచ్ ఊరుగొండ లింగస్వామి అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి బాపూజీ పురుషుల సంఘం అధ్యక్షులు మురహరి రవి దామోదర్ రెడ్డి చిరంజీవి రాములు కుమారస్వామి అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అరులైన అందరికీ ఇళ్ళు కేటాఇస్తాం

**- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్**



**చెన్నారావుపేట మే 9 (ప్రజా జ్యోతి) :** అరులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తామని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రం ఈర్యా తండాకి చెందిన గుగులోత్ రమాదేవిరాజ్కోటికి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లకు ఈరోజు భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా నన్నెబొయిన రమేష్ యాదవ్ అరులైన ప్రతీ పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుగులోత్ నాని చేవ్వ వెంకన్న మెంతుల రమేష్ కంది నారాయణ రెడ్డి మారెల్లి కుమారస్వామి గుగులోత్ రాంధన్ రాజు కిషన్ గణేష్ నరేష్ రాజు మమత యాకమ్మ తా సలేంద్ర చారి పైడి రాజు వజ్జంతి రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ

**- హాజరైన మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 9, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ మండలం భాగ్యనగర్ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లోల మాట్లాడుతు తను మంత్రి పదవిలో ఉన్నప్పుడు ఈ ఆలయ అభివృద్ధి కోసం రూ.45 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిర్మల్ నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్టు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి భూమన్న డా. స్వర్ణ, పాకాల రాంచేందర్, శ్రీకాంత్ యాదవ్, అనుముల భాస్కర్, నిగులపు సంజీవ్, వినయ్, ఆలయ కమీటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌పై యుద్ధంలో విజయం సాధించాలని పూజలు

- ఆపరేషన్ "సింధూర్"తో భారతీయుల్లో హర్షం
- బుగ్గ ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం







**బెల్లంపల్లి, మే 09(ప్రజాజ్యోతి) :** భారత్ – పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత్ విజయం సాధించాలని, ఆపరేషన్ సింధూర్ సక్సెస్ కావాలని బెల్లంపల్లిలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి బాపురెడ్డి, ఆలయ చైర్ పర్సన్ మసాది శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పాల్గొని మాట్లాడారు. పాకిస్తాన్ కు చెందిన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థలకు చెందిన తీవ్రవాదులు భారత దేశానికి చెందిన హిందువులను ప్రత్యేక లక్ష్యంగా చేసుకుని అమాయకులను వారి భార్య, కుటుంబ సభ్యుల ముందే విచక్షణ రహితంగా కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. భర్తల్ని చంపి మహిళల సింధూరాన్ని దూరం చేయడాన్ని ప్రతి భారతీయుడు , ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. ప్రతీకారం తీర్చుకుంటామని మోడీ హెచ్చరించినట్లుగానే ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్ పై యుద్ధం ప్రకటించిందని అన్నారు. ఈ యుద్ధంతో చనిపోయిన కుటుంబాలకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ యుద్ధంలో భారత్ విజయం సాధించాలని, ఆర్మీ జవాన్లకు, భారత సైన్యానికి , దేశ ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదని దేవున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బాపురెడ్డి, ఛైర్పర్సన్ మాసాడీ శ్రీదేవి, శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పశువులు రోడ్లపై సంచరిస్తే తరలింపు తప్పదు



**రామకృష్ణాపూర్, మే09 (ప్రజాజ్యోతి) :** పశువులు రోడ్ల పై గాని, వీదుల్లో కనిపిస్తే వాటిని నేరుగా గోశాలకు తరలిస్తామని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు, పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువుల యజమానులు పశువులను యదేచ్ఛగా వదిలి వేయడం వలన రోడ్లపై, పురవీధులో పశువులు సంచరించడంతో వాహనదారులకు, పాదాచారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.పత్రికా ప్రకటన వెలువడిన నుండి 48 గంటల లోపు పశు యజమానులు ఎవరి పశువులను వారు బాధ్యతగా, ఇంటి పరిసరాల్లోని పాకల్లో ఉంచుకునేలా చూసుకోవాలని సూచించారు.గడువు పూర్తయిన వెంటనే ప్రజాజీవనమునకు ఇబ్బంది కలిగిస్తున్న పశువులను మున్సిపాలిటీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోశాలకు తరలించబడునని, అనంతరం తమకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోబోమని హెచ్చరించారు.పై విషయం కార్యాలయం నుండి పలుమార్లు పత్రిక ప్రకటన రూపంలో తెలియజేయడం జరిగినదని, పశు యజమానులు బాధ్యత వహించి సాకారం అందించాలని కోరారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**పట్టణ ఎస్సై జి.రాజశేఖర్**




**రామకృష్ణాపూర్, మే09 (ప్రజాజ్యోతి) :** ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్ఐ జి రాశేఖర్ హెచ్చరించారు.గురువారం పట్టణంలోని రహదారిపై తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ కి వ్యతిరేకంగా రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేస్తూ ప్రయాణించిన వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పట్టణ ఎస్ఐ వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

**- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



**బెల్లంపల్లి, మే 09(ప్రజా జ్యోతి) :** ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26లో డిగ్రీలో చేరేందుకు గాను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. అధునాతన సౌకర్యాలు మరియు ఎన్నో పేరు ప్రఖ్యాతులు గల ఈ కళాశాలలో చేరడం ద్వారా విద్యార్థులు మంచి భవిష్యత్తును ఎంచుకున్నట్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కొత్త కోర్సులు అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 38 సంవత్సరాల కళాశాల చరిత్రలో మొట్టమొదటిసారి బీకాం విభాగంలో బిఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) కోర్సును ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ కోర్స్ ద్వారా డిగ్రీ పూర్తి కాగానే విద్యార్థులకు వెంటనే స్వయం ఉపాధి అవకాశాలు మెరుగ్గా లభిస్తాయని వివరించారు.

**వినూత్న కోర్సులు.. విభిన్న సబ్జెక్టులు :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ .లో– హిస్టరీ, ఎకనమిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్, బి బీకాం.లో బి ఎఫ్ ఎస్ ఐ బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్, బీకాం టాక్సేషన్, బీకాం కంప్యూటర్స్, బివిస్సి లైఫ్ సైన్స్, బాటని జువాలజీ కెమిస్ట్రీ కంప్యూటర్ బీఎస్సీ. ఫిజికల్ మ్యాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ కంప్యూటర్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులు తమ భవి ష్యత్తును నిర్దేశించుకుని తగిన కోర్సులు, సబ్జెక్టులు ఎంపిక చేసుకోవచ్చని పేర్కొన్నారు. అంతేకాకుండా పీజీ కోర్సులు ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంకామ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిగ్రీ తర్వాత పీజీ కూడా ఇక్కడే చేసే అవకాశం ఉంటుందని వివరించారు.

**విద్యార్థుల సహాయార్థం ఉచిత సేవలు :** ప్రస్తుత విద్యా సంవత్స రంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలనుకునే విద్యార్థుల కోసం కళాశాలలో స్వచ్ఛంద సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఆయా కోర్సులు, సబ్జెక్టుల ఎంపిక, దరఖాస్తు విధానం తదితర సందేహాల నివృత్తి కోసం విద్యా ర్థులు కళాశాలలో సంప్రదించవచ్చని సూచించారు. జాతీయ స్థాయి న్యాక్ బి గ్రేడు కలిగిన ఈ కళాశాలలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపాలని.. ఈ దిశగా తల్లిదండ్రులు కూడా ఆలోచించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9959269975లో కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

# ఉమ్మడి ఖమ్మంజిల్లా సస్యశ్యామలం

- పిల్లర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి
- నీటి ప్రవాహానికి ఎటువంటి ఇబ్బంది ఉండకూడదు
- ఉమ్మడిజిల్లాలో సుమారు 30 వేల ఎకరాలకు నీరు అందుతుంది...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల**





**ములకలపల్లి, మే 09, ప్రజాజ్యోతి :** సీతారామ ఎత్తిపోతల పథకంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని, సుమారు 30 వేల ఎకరాలకు నీరు అందుతూ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పూసుగూడెం నుంచి కమలాపురం పంప్ హౌస్ కి వెళ్లే కాలువ మార్గంలో మాదాపురం దాటిన తర్వాత 48.3 కిలోమీటర్ల వద్ద సమీప గుట్టపై నుంచి వచ్చే నీళ్లను కాలవలోకి బదులుగా బయటకు వెళ్లేలా అక్విడెక్ట్ మొత్తం నాలుగు పిల్లర్ లతో నిర్మించగా ఒక పిల్లర్ గత నెలలో కూలిపోవడంతో కూలిపోయిన స్థానంలో కొత్త పిల్లర్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లర్ నిర్మాణ త్వరగా పనులను చేయాలని, వర్షాకాలం ప్రారంభం నాటికి పూర్తిచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అలానే జూన్ 15వ తేదీ లోపు కెనాల్‌లో నీటి ప్రవాహానికి ఎటువంటి అడ్డు లేకుండా గడ్డి, చెట్లను, చెత్తను తొలగించాలని, గోదావరి నీటి ప్రవాహం ప్రారంభమవగానే సీతారామ ఎత్తిపోతల ద్వారా సాగర్ కెనాల్‌కు నీటిని విడుదల చేయాలన్నారు. సీతారామ కాలువలలో ఉన్న మరమ్మత్తులు మిగిలిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. సీతారామ కెనాల్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 30 వేల ఎకరాలు అవుతాయని, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఉన్న చిన్న, మధ్యతరహా చెరువులు, ప్రాజెక్టులు నింపేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు వద్ద ప్యాకేజీ 9 పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఇరిగేషన్ సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్సీ రమేష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ జయలక్ష్మి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అమ్మిన భూమిపై వారసుల దౌర్జన్యం



**మందమర్రి, మే 09 (ప్రజాజ్యోతి) :** మందమర్రి మండల తుర్కపల్లి గ్రామంలో అమ్మిన భూమిపై వారసుల దౌర్జన్యం చేస్తున్నారు అంటూ శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా బాధితులు మేడి స్వామి, శ్రావణ్ లు అర్పించారు. మేడి స్వామి, శ్రావణ్ లు మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల కిందట అగ్గు బాలయ్య వద్ద ప్లాటు కొనుక్కొని ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నట్లు తెలిపారు. బాలయ్య వారసులు దౌర్జన్యం చేస్తూ ప్రస్తుతం ఉన్నటువంటి భూమి విలువకు అదనంగా డబ్బులు చెల్లించాలంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు ఇంటికి నెంబర్ కూడా కేటాయించారని అన్నారు. అధికారులు గమనించి భూమి అమ్మిన అగ్గు బాలయ్య కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు..


## విత్తనాలపై రైతులకు అవగాహన

**- నకిలీ విత్తనాలు కొనవద్దు**



**నార్నూర్ మే 09 (ప్రజా జ్యోతి) :** నర్నూర్ మండలం ఉమ్రి గ్రామంలో వానాకాలం సీజన్ కోసం పత్తి విత్తనాల సరఫరా పై రైతులకుఅవగాహన కల్పించారు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు, వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ రాజ్ బొంకంటి ఆధ్వర్యంలో జనకిలీ విత్తనాలు కొనుగోలు చేయవద్దని రైతులకు రైతులు అధికారిక డీలర్ల నుండి మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు రసీదును సీజన్ చివరి వరకు భద్రపరచాలని సూచించారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తే నష్టపోయే ప్రమాదం ఉందని, అటువంటి విక్రయాలను వ్యవసాయ శాఖకు తెలియజేయాలని కోరారు. నకిలీ విత్తనాలు కొనవద్దని, గంజాయి సాగు చేసే రైతులు రైతు భరోసా, పంట రుణ మాఫీ, మరియు పిఎం-కిసాన్ వంటి ప్రభుత్వ పథకాలు రావు అన్నారు. ఈ సమావేశంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న గజానంద్ నాయక్



**నార్నూర్ మే 09(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని ఇంద్ర నగర్ కాలనీకీ చెందిన రాందాస్ కుమారుడు వివాహ వేడుకలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. నూతన వధు వరులను శుభాకాంక్షలు తెలిపి సుఖ శాంతులతో కలకాలం జీవించాలని ఆశీర్వదించారు. వేడుకలో, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ అడే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, సుభాస్, పిస చైర్మెన్ సికిందర్ రాథోడ్, కాంతారావు, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్, అన్నా భావు సాఠె కమిటీ అధ్యక్షుడు కోర్రల మహేందర్స తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై"ఆపరేషన్ సింధూర్"
# విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



గద్వాల మే 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ యుత కమీషనర్ గారి ఆదేశముల ప్రకారం ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో 'ఆపరేషన్ సింధూర్' విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము మల్దకల్ జోగులాంబ గద్వాల జిల్లా యందు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది.ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని, ఏకతాటిపై నిలుచుని దేశానికి అండగా ఉండాలని పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,కార్యనిర్వహణ అధికారి ఎం.సత్య చంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర రావు, మద్దెల బండ నారాయణ, ఈరన్న, రాముడు, ఉప్పరి నారాయణ, కొంకతి నరేందర్, నాయకి మధు, అశోక్, శీను తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఇటిక్యాల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 09:ఉమ్మడి ఇటిక్యాల మండల గ్రామ సంఘాల ఆధ్వర్యంలో వేముల గ్రామం ఎర్రవల్లి మండలం గ్రామీణ ప్రాంతంలో కౌబార బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు చేసి వారికి వేసవి సంబర్ హాలిడేస్ లో బాలికలకు ప్రతి మంగళవారం ప్రతి శుక్రవారం సమావేశం జరగాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌబార బాలికలకు అవగాహన వారి హక్కులు వారి శిక్షణలు బాల్యవివాహాలు పౌష్టికాహారం విద్య ఆరోగ్యం బాలికలకు హక్కులు చట్టాలు ప్రభుత్వ పథకాలువీటి అన్నిటి పైన స్నేహ సంఘాలు మీటింగ్లు జరుగుతున్నాయి,ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు,సీసీ విఓఏ అంగన్వాడి టీచర్ ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ పై దాడులతో ప్రపంచానికి సత్తా చాటిన భారత్



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 09 (ప్రజా జ్యోతి): పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలతో పాటు మన దేశంపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న పాక్ ఆర్మీ పై భీకరమైన దాడులను జరిపి, ఉగ్రవాదాన్ని అంతం చేసే దిశగా భారత్ ప్రపంచానికి మన సత్తా చాటిందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత 20 రోజుల క్రింద పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన 28 మంది అమరుల ఆత్మలకు నిజమైన శాంతి కలిగేలా భారత త్రివిధ దళాలు పాక్ పై దాడులను జరిపి అనుకున్న లక్ష్యాన్ని సాధించారని వారు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోని ప్రజలు సుఖ:శాంతులతో జీవనం గడుపుతుంటే, పాక్ ఉగ్రవాద ముఠాలు దాడులకు పాల్పడి కల్లోలం రేపడం జరిగిందన్నారు. దీనికి ప్రతిగా పాక్ పై భారత్ యుద్ధం ప్రారంభించిందని వారు అన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా రూపుమాపే వరకు భారత త్రివిధ దళాలు నిరంతరాయంగా యుద్ధం చేయాలని, వారికి ప్రతి భారతీయుడు సంపూర్ణ మద్దతును తెలియజేయాలని వారు అన్నారు. దేశంలో ఉంటూ దేశద్రోహానికి పాల్పడే ప్రతి ఒక్కరికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారన్నారు. పార్టీలు, సంస్థలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దేశ భద్రతకై తమ వంతు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు జయానంద్ రెడ్డి, రమేష్, నల్లె నరసప్ప, తిమ్మప్ప, బస్వరాజు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి
### – జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత

గద్వాల మే 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):జూన్ నెల14 న,నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కాదగిన వీలైననీ ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత పేర్కొన్నారు. శుక్రవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో న్యాయమూర్తి సమావేశమయ్యారు. ఠాణాలు కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరగకుండా ఇరు వర్గాలను సమన్వయపరచి క్రిమినల్ కేసుల రాజి విషయమై వారిలో అవగాహన కలిగించాలన్నారు. రాజీమార్గమే రాజమార్గమని కక్షి దారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు సమయం వృథా కాకుండా రాజీద్ ద్వారా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వి.శ్రీనివాస్,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ ఎన్.వి.హెచ్ పూజిత, ఏ.పి.పి సంజన, డీఎస్పీ మొగులయ్య, సి.ఐ లు, స్టేషన్ ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ
# ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 9 మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన వెంకటాపూర్ హామ్లెట్ గుట్టమీద తాండా లోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నాటి నుంచి గుట్టమీద తాండా లో కాకుండా రేగడిగడ్డ తాండా లో రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారని, గుట్టమీద తాండా లోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని తాండా వాసులు ఎమ్మెల్యే గారిని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి గుట్టమీద తాండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా గుట్టమీద తాండా లోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. ఈ సందర్భంగా తాండా వాసులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ అధికారుల అధ్వర్యంలో రక్తదానం
### – 50 యూనిట్ల రక్తం సేకరణ – రక్త దానం మరొకరికి ప్రాణదానం – సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ రఘు





నాగర్ కర్నూల్, మే 09 ప్రజా జ్యోతి అంతర్జాతీయ నర్స్ ల దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్. ఆర్.రఘు ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. రఘు మాట్లాడుతూ రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.హనుమంతరావు (59) పలుమార్లు రక్తాన్ని స్వయంగా ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని, రక్తదానం చేయడంతో నూతన ఉత్తేజితం ఏర్పడుతుందని,రక్త కణాలు తిరిగి పునరుత్పత్తి కావడం జరుగుతుందని అన్నారు. భారత్,పాకిస్తాన్ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృశ్య రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రస్తుత పరిస్థితులను అనుసరించి రక్తనిల్వలను అధిక మొత్తంలో సేకరించి ఉంచాలని తెలియజేశారు. అవసరమైతే సైనికులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రాంతవాసులు స్వచ్ఛందంగా ప్రతి రోజు జిల్లా ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్లో రక్తదానం చేసి వారికి తోడ్పాటు కావాలని సూచించారు. తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు.వారి స్ఫూర్తితోనే ఈరోజు రక్తదాన శిబిరం జరిగిందని, స్వయంగా రక్తదానం చేసి మరొకరికి ప్రాణాపాయ స్థితిలో తోడ్పాటు అవుతున్నారని,ప్రత్యేకంగా అభినందించారు.నర్సింగ్ అధికారుల సిబ్బంది ఆసుపత్రిలో రోగులకు సేవలతో పాటు,ప్రత్యేక శిబిరాలలో రక్త దానం చేయడం పుణ్యకార్యమని అన్నారు.జిల్లా ఆస్పత్రిలో ప్రసవాలకు వచ్చిన గర్భిణీలకు మరియు ఆర్థోపెడిక్,సాధారణ శస్త్ర చికిత్సలకు రోగులకు నిత్యం పాజిటివ్ గ్రూపులతో పాటు నెగటివ్ గ్రూప నిల్వలను అందుబాటులో ఉంచి ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.సాధారణ బ్లడ్ బ్యాంక్ నుండి కల్వకుర్తి అచ్చంపేట బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ సెంటర్లకు కూడా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు రక్త నిధి సేకరణ నర్సింగ్ సిబ్బందితో జరుగుతున్నట్లు జిల్లా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జానకిదెవి,కార్యదర్శి యం.ఆనంద్, జోన్ ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి లు తెలిపారు. నేటి శిబిరంలో 40 మంది నర్సింగ్ ఆఫీసర్లు,10మంది ఇతరులు రక్తదానం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ అధికారులు డాక్టర్ సి.హనుమంతరావు,డాక్టర్ ప్రశాంత్, అజీమ్,బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.రోహిత్, డాక్టర్ అనిత,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు నిర్మల,అమృత,పద్మ ,సునీత,నర్సింగ్ ఆఫీసర్లు మన్మోహన్ రెడ్డి, రామాంజనేయులు, ర%శ్రీ%హరికృష్ణ, రాజశేఖర్, రాజు, మహేష్, పుష్పలత, చెన్నకేశవులు, ఉమాదేవి, సరస్వతి, జ్ఞానేశ్వరి, సువేద, రేవతి, కవిత, కిరణ్ బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు ఆంజనేయులు,ఫయాజ్ షాకీర్, పి.రామకృష్ణ,హెల్ప్ డెస్కుఇంచార్జ్ టీ.యాదగిరి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడుకి ఘన సన్మానం



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 09 (ప్రజా జ్యోతి): ఊట్కూరు మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా నియమితులైన చంద్రశేఖర్ గౌడ్ ను శుక్రవారం మఖ్తల్ పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి ఆధ్వర్యంలో చంద్రశేఖర్ గౌడ్ ను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఊట్కూరు జడ్పిటిసి స్థానంతో పాటు మండలంలోని అన్ని ఎంపిటిసిలు, సర్పంచ్ స్థానాలను బిజెపి అభ్యర్థులు గెలుపొందేలా కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు జయానంద్ రెడ్డి, రమేష్, నల్లె నరసప్ప, తిమ్మప్ప, బస్వరాజ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే



నాగర్ కర్నూల్,(టౌన్) మే 09 ప్రజా జ్యోతి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీటీసీ శాంతయ్య భార్య బాలమ్మ అనారోగ్యంతో జిల్లా ఆసుపత్రి చేరడంతో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి పరామర్శించి బాలమ్మ కు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

# జర్నలిస్ట్ వృత్తిలో అమరులైన కుటుంబాలకు సహాయం
### – తెలంగాణ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ
### – హైదరాబాద్ నాంపల్లిలో ప్రెష్ అకాడమీ కార్యాలయంలో





గద్వాల (ప్రజా జ్యోతి) మే 09:గద్వాల జిల్లా లో జర్నలిస్టు వృత్తుల పని చేస్తూ మరణించిన కుటుంబాలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.గిరిబాబు జిల్లాలో ఇద్దరు జర్నలిస్ట్ లు అర్జున స్వాములు, సుగంధర్ మృతిచెందిన అప్పటినుండి వారికి అండగా ఉండి గురువారం రోజున హైదరాబాద్ నాంపల్లి ప్రెష్ అకాడమీ కార్యాలయంలో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వృత్తిలో అమరులైన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో వారికి చెక్కులను తెలంగాణ అకాడమీ చైర్మన్ చేతుల మీదుగా జర్నలిస్టుల కుటుంబాలకు అందజేశారు.ఈ ఇలాంటి సహాయం అందజేసినందుకు గిరిబాబుకు,మా భర్తలను జ్ఞాపకం చేసుకొని ఇలాంటి సహాయం అందించినందుకు మీకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు అని తెలిపారు. కార్యక్రమంలో జోగులంబ టీవీ సీఈఓ బి.గిరిబాబు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మరియు జర్నలిస్టుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్డర్ చెక్ పోస్ట్‌ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్
### – జలాల్పూర్ చెక్పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే09: రబీ సీజన్ సందర్భంగా వరి ధాన్యాన్ని ఇతర రాష్ట్రాల నుండి నారాయణపేట జిల్లాలోకి రాకుండా బోర్డర్ చెక్పోస్ట్లలో ఉండే పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి అని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.శుక్రవారం ఉదయం నారాయణపేట మండల పరిధిలోని జలాల్పూర్ చెక్పోస్ట్ ను జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.చెక్ పోస్ట్ దగ్గర వాహనాలు తనిఖీ నిర్వహించే విధానాన్ని,వాహనాల నెంబర్లను నమోదు చేసే రిజిస్టర్ ను పరిశీలించి వారికి భద్రతపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లాలోకి రాకుండా నారాయణపేట జిల్లా పరిధిలో 6 బార్డర్ చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని 1) జలాల్పూర్ చెక్ పోస్ట్, 2) కాన్కుర్తి చెక్ పోస్ట్, 3) కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్, 4) చేగుంట చెక్పోస్ట్ 5) ఉజ్జల్లి చెక్పోస్ట్, 6) సమస్తాపూర్ చెక్ పోస్టు దగ్గర ఉండే పోలీస్ రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని సూచించారు. ప్రజలు, వ్యాపారస్తులు పొరుగు రాష్ట్రం నుంచి వచ్చే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయరాదని తెలిపారు. అలాగే పోలీసు అధికారులు బార్డర్ గ్రామాలపై నిఘా ఏర్పాటు చేసి వరి ధాన్యంతో ఉన్న వాహనాలు జిల్లాలోకి రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. తనిఖీ నిర్వహించే వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని సమస్యలు ఉంటే పరిష్కరించాలని సిఐ గారికి సూచించారు. ఎస్పీతో పాటు నారాయణపేట సీఐ శివశంకర్ పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# మహిళ దారుణ హత్య



నాగర్ కర్నూల్, మే 09 ప్రజా జ్యోతి అద్దె ఇంట్లో ఒంటరిగా ఉంటున్న మహిళను దుండగులు దారుణంగా చంపేసిన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేటస్ పరిధిలో చోటు చేసుకుంది.నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ఇప్పలపల్లికి చెందిన కేశవత్ బుజ్జి(55) దినసరి కూలిపని చేసుకుంటూ చాంద్రాయణగుట్ట కేశవగిరిలో ఓ ఇంట్లో నివాసం ఉంటుంది.మహిళ ఇంట్లో నుంచి మంటలు రావడంతో స్థానికులు పోలీసులకు సమారం ఇవ్వగా బండ్లగూడ సీఐ గురునాథ్, సైబర్ క్రైమ్ డీసీపీ కవిత ఘటనా స్థలానికి చేరుకొని ఇంటి లోపలికి వెళ్లి చూసేసరికి మహిళ శవం కాలుతూ కనిపించిందని పోలీసులు తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్కిల్ డెవలప్మెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాబ్ మేళా

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 9 ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా యువతకు జాబ్ మేళ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బి శాంతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ అప్రెంటీషిప్ ఆక్ట్ 1961 దేశంలోని అన్ని జిల్లాల్లో నిర్వహించబడుతుందని దీనిలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో ప్రభుత్వ బాలుర ఐటిఐ మెట్టుగడ్డ కళాశాలలో తేదీ 12.05.2025 నాడు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఇట్టి అప్పరెంటిసుషిప్ మేళ కు సుమారుగా 20 కంపెనీ వారు విచ్చేయున్నారని తెలిపారు. అభ్యర్థుల యొక్క బయోడేటా ఒరిజినల్ సర్టిఫికెట్స్ గిజ్జిరోక్స్ ఫొటోస్ తీసుకొని జిల్లా నోడల్ ఆఫీసర్ సంప్రదించవలసినదిగా వారు తెలిపారు.

### రాజీవ్ వికాస పథకం
## దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు
### – ఎంపీడీవో కోటేశ్వర్



నాగర్ కర్నూల్, టౌన్ – 09 ప్రజా జ్యోతి రాజీవ్ వికాస పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13 – 14వ తేదీలలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. తూడుకుర్తి లబ్ధిదారులకు ఈ నెల 13వ తేదీన, పెద్ద ముద్దునూరు లబ్దిదారులకు 14వ తేదీన ఉదయం 10:30 కు ఇంటర్వ్యూ ఉంటుందని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఒరిజినల్ ధ్రువ పత్రాలతో సమయానికి చేరుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం స్కీమ్ బెనిఫిట్స్ కట్..




- సిబిల్ స్కోర్ తో దాదాపు 40శాతం దరఖాస్తులు రిజెక్ట్ అయ్యే ఛాన్స్
- పథకం ప్రయోజనాలు కోల్పోయే అవకాశం
- ఆందోళనలో నిరుద్యోగ యువత





**వరంగల్ సిటీ, మే 09 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని అమలు చేస్తోంది. దీని ద్వారా వ్యాపారాలు ప్రారంభించడానికి సబ్సిడీపై రుణాలు అందజేస్తుంది. ఆరేళ్ల విరామం తరువాత స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసే అవకాశం రావడంతో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఆశలు పెట్టుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 16 లక్షలకు పైగా నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే వేలాది మంది నిరుద్యోగ యువత, తమ సిబిల్ స్కోరు వల్ల పథకం ప్రయోజనాలు పొందే అవకాశం కోల్పోవచ్చని ఆందోళన చెందుతున్నారు.

**పథకం గురించి...** రాజీవ్ యువ వికాసం పథకం, వ్యాపారం చేయాలనుకునే నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందిస్తుంది. గవర్నమెంట్ పెద్ద మొత్తంలో సబ్సిడీ అందిస్తుంది. రూ.50,000 వరకు రుణాలకు ప్రభుత్వం రూ.40,000 సబ్సిడీగా ఇస్తుంది. రూ.10,000 మాత్రమే బ్యాంకు నుంచి లోన్‌గా తీసుకుంటారు. అలానే రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల మధ్య రుణాలకు ఏకంగా 80శాతం సబ్సిడీ అందుతుంది, మిగిలిన 20శాతం లోన్‌గా చెల్లించాలి. రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలకు, 70శాతం సబ్సిడీ, 30శాతం లోన్ వస్తుంది. దీని అర్థం లోన్‌లో ఎక్కువ భాగాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. దీనివల్ల యువతకు ఆర్థిక భారం తగ్గుతుంది. లోన్ ఈజీగా తిరిగి చెల్లించే అవకాశం ఉంటుంది, స్వయం ఉపాధి పొందగలరు.

**తప్పని ఆందోళన..** లోన్లు ఇచ్చే ముందు బ్యాంకులు ప్రతి దరఖాస్తుదారుడి సిబిల్ లేదా క్రెడిట్ స్కోర్ చెక్ చేస్తాయి. క్రెడిట్ స్కోర్ అనేది ఒకరి ఫైనాన్షియల్ బిహేవియర్‌ను చూపించే రిపోర్ట్ కార్డ్. ఇది మూడు అంకెల సంఖ్య, 300 నుంచి 900 వరకు ఉంటుంది. క్రెడిట్ హిస్టరీ, క్రెడిట్ వినియోగం, రీపేమెంట్ హిస్టరీ, వినియోగిస్తున్న క్రెడిట్ కార్డులు, క్రెడిట్ ఎంక్వైరీల ఆధారంగా కాలిక్యులేట్ అవుతుంది. స్కోర్ ఎంత ఎక్కువగా ఉంటే, క్రెడిట్ వర్తీనెస్ అంత మెరుగ్గా ఉన్నట్లు భావించవచ్చు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు తీసుకున్న లోన్ తిరిగి చెల్లించే సామర్థ్యం అంచనా వేయడానికి క్రెడిట్ స్కోర్‌ను పరిశీలిస్తాయి. తక్కువ స్కోరు ఉంటే బ్యాంకులు సాధారణంగా అలాంటి అప్లికేషన్లను రిజెక్ట్ చేస్తాయి. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారు. వీరిలో చాలా మంది గతంలో తీసుకున్న వివిధ రకాల లోన్లను తిరిగి చెల్లించడానికి ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా కరోనా సమయంలో చాలా మంది డీఫాల్ట్ అయ్యారు. ఫలితంగా వారి క్రెడిట్ స్కోర్లు చాలా తక్కువగా ఉన్నాయి. దీని వల్ల పథకం ప్రయోజనం దూరమవుతుందేమోనని భయపడుతున్నారు.

**ప్రస్తుతం ఏం జరుగుతోంది?** ఇప్పటికే సంబంధిత అధికారులు యువవికాసం దరఖాస్తులను ప్రాసెస్ చేయడం ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో అప్లికేషన్స్ వచ్చాయి. వరంగల్ జిల్లాలో 40,000 కంటే ఎక్కువ రాగా, హనుమకొండలో దాదాపు 45,000 మంది అప్లై చేసుకున్నారు. వీటిని సెకండ్ రౌండ్ స్క్రీనింగ్ కోసం బ్యాంకులకు పంపుతారు. అధికారులు జిల్లా స్థాయి సమావేశాల్లో క్రెడిట్ స్కోరు అవసరం సహా ఇతర అరతలను చర్చించి, లబ్ధిదారుల తుది జాబితాను తయారు చేస్తారు. ఈ పథకం కోసం క్రెడిట్ స్కోరు రూల్‌ను బ్యాంకులు పక్కన పెట్టాలని దరఖాస్తుదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మా ఇంటికి నడిచే బాట లేదంటే చావే శరణ్యం..



## దామెర మండలంలో ఓ కుటుంబ సభ్యుల రోదన..



**దామెర, మే 09 (ప్రజాజ్యోతి) :** మా ఇంటికి నడిచే బాట లేదంటే చావే శరణ్యం.. అంటూ ఓ కుటుంబం బోరున విలపించారు. వివరాల్లోకి వెళితే... దామెర మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పలువురు పెద్దమనుషులు మా ఇంటికి దారి లేదంటూ ఇబ్బందుల పాలు గురి చేస్తున్నారని గాలి శివకోటి (రాజ్ కుమార్) కుటుంబ సభ్యులు విలేకరులతో తమ ఆవేదన వెళ్ళబోసుకున్నారు. గ్రామంలోని కొందరి పెద్ద మనుషుల కారణంగా మా కుటుంబానికి చావే శరణ్యం అంటూ తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. వీరి ఇంటికి సంబంధించిన దారిలో నుంచి నడువ వద్దంటూ కొందరు అడ్డుపడుతుండడంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతూ తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఇదే దారిలో ప్రభుత్వ నిధులతో సిసి రోడ్డు మంజూరు చేసి, సిసి రోడ్డు వేయడంతో పాటు మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ ద్వారా గ్రామ పంచాయతీ తాగు నీటి నల్లా కూడా ఏర్పాటు చేశారు.

అయినప్పటికీ.. తమ కుటుంబానికి నడిచే హక్కు లేదంటూ పలువురు చేసిన నిరాధార ఆరోపణలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదెక్కడి అన్యాయం అంటూ తమకు న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నారు. ఎన్నో రోజుల క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేసినప్పుడు కానీ, గ్రామ పంచాయతీ వారు నల్లా సౌకర్యం కల్పించినప్పుడు గాని, సిసి రోడ్డు వేస్తున్న సమయంలో గానీ.. లేని ఆటంకం ఇప్పుడు మధ్యంతరంగా కలగచేసుకుని మీరు ఈ దారి వెంట నడవకూడదు అంటూ కొందరు వ్యక్తులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని రోధించారు. కాగా, కొందరు గ్రామంలో పలుకుబడి కలిగిన కొందరు వ్యక్తులు సహకరించడంతో వీరి ఆగడాలకు అంతు లేకుండా పోయింది.

తమకు నడిచే హక్కు లేదని అడ్డుకున్న వారిపై పోలీస్ స్టేషన్లో ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని, సిసి రోడ్డు వేసిన తర్వాత నడిచే హక్కు లేదని అడ్డుకునే వారిపై చర్యలు తీసుకోకుని, తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# అమ్మవారి అనుగ్రహం ఉంటేనే అన్ని రంగాలలో రాణిస్తారు



## రేణుక ఎల్లమ్మ దేవాలయం శంకుస్థాపనలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, బిజెపి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్



**ఆత్మకూరు, మే 09 (ప్రజాజ్యోతి) :** రేణుక ఎల్లమ్మ అమ్మవారి అనుగ్రహం ఉంటేనే చేసే ప్రతి పనిలో రాణిస్తామని వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆవరణలో నూతనంగా నిర్మించేందుకు భూమి పూజను వేద పండితులు ఆరుట్ల కేశవమూర్తి గౌడ సంఘం కుల పెద్ద మనుషులు చేతుల మీదుగా నిర్వహించారు. శంకుస్థాపనను కుడా చైర్మన్ నిర్వహించారు. అనంతరం ఇనుగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ఉంటే విద్యార్థులు విద్యలోనూ ప్రజలందరూ అన్ని రంగాల్లో రాణిస్తారు. అందరూ భక్తిశ్రద్ధలతో దేవాలయం నిర్మాణంలో భాగస్వాములు కావాలని అప్పుడే అమ్మవారి అనుగ్రహం లభిస్తుందన్నారు. దేవాలయం నిర్మాణానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తనువుల సందీప్, మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ ఏడుకొండ రవీందర్ గౌడ్ , మండల రైతు కిసాన్ సెల్ కన్వీనర్ రేవూరి జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, గౌడ సంఘం పెద్దమనుషులు పొగాకుల కొమురయ్య, గుర్రం ప్రభాకర్, పొగాకుల రమేష్, ఎరుకొండ పైడి, భయ్యాగాని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**భగవంతుని అనుగ్రహము లేకుంటే ఏదీ సాధ్యం కాదు..**

– పరకాల నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి డాక్టర్ పగడాలకాళీ ప్రసాద్

శుక్రవారం రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం కార్యక్రమంలో విశేష పూజలను నిర్వహించిన అనంతరం డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ.. భగవంతుని అనుగ్రహం తోటే చేపట్టిన ప్రతి పనిలో రాణిస్తామన్నారు. ప్రజలందరూ నిత్యజీవితంలో దైవారాధన చేయాలని అప్పుడే ప్రజలందరూ సుఖశాంతులతో ఉంటారన్నారు. రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణంలో నా వంతు సహాయ సహకారాలను అందిస్తానని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు గౌడ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, మాజీ బిజెపి మండల అధ్యక్షులు ఇర్సట్ల సదానందం, బలవంతుల రాజు, బిజెపి జిల్లా నాయకులు పిస్తాల సాంబయ్య, మహిళా మండల నాయకురాలు వేములపల్లి శ్రీలత, టిఆర్ఎస్ పొగాకుల సంతోష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొగాకుల రాజు గౌడ్, గౌడ సంఘం పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

– జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్, మే09(ప్రజాజ్యోతి) :** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అరత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అరులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేయవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**అభ్యర్థుల అరతలు :** – ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60శాతం మార్కులతో – ఐటీఐ డ్రాఫ్ట్ మెన్ (సివిల్) – డిప్లొమా (సివిల్) – బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అరత దరఖాస్తు విధానం దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100లు చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ మే 17 వరకు అని తెలిపారు. ఫీజు వివరాలు %్భ% అభ్యర్థులకు రూ.10,000లు, బీసీ అభ్యర్థులకు రూ.5,000లు, ఎస్సీ, ఎస్టి అభ్యర్థులకు రూ.2,500లు.. లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, అరత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704443476, 9398987337 నంబర్లకు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చెన్నారావుపేట మే9( ప్రజా జ్యోతి) :** చేన్నరావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం మొత్తం 107000/- రూపాయాల విలువ చేసే 3 చెక్కులు నేరుగ లబ్ధిదారులకు చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్దన రమేష్ పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారుల వివరాలు, పెండ్లి దేవేంద్ర 38000 ,అమడగాని కుమారస్వామి 25000 , శీలం శంకర్ 44000 వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న సందర్భంలో వాటిని ముఖ్యమంత్రి సహాయనిధి ఆఫీసు వారు పెద్ద మనసుతో అనారోగ్యం గా ఉన్న కుటుంబాలను ఆదుకోవాలి అనే ఉద్దేశం తో చెక్కులను మంజూరు చేసి పంపగా వాటిని ఈరోజు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కడుదూరి సంపత్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్ ఉప సర్పంచ్ ఊరుగొండ లింగస్వామి అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి బాపూజీ పురుషుల సంఘం అధ్యక్షులు మురహరి రవి దామోదర్ రెడ్డి చిరంజీవి రాములు కుమారస్వామి అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో యుద్ధానికి సంఘీభావంగా ప్రత్యేక పూజలు





**భీమదేవరపల్లి మే 9 ప్రజా జ్యోతి :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో యుద్ధానికి సంఘీభావంగా దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశానుసారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం శ్రీవీరభద్ర స్వామి దేవస్థానంలో దేవాలయము కమిషనర్ ఉత్తర్వుల ప్రకారంగా భారతదేశము పాకిస్తాన్‌పై జరిగే యుద్ధంలో విజయం సాధించాలి సైనికులు అందరూ ఆరోగ్యంగా ఉండి మన భారతదేశం తరపున తగిన గుణ పాఠం చెప్పాలి. ముష్కరుల స్థావరాలు తుది ముట్టే విధంగా బాంబుల వర్షం కురిపించి మన యుద్ధము విజయవంతంగా ముగియాలనీ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారంగా, శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానము కార్యనిర్వాణాధికారి పి కిషన్ రావు ఆదేశముతో అర్చకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, గుడ్ల శ్రీకాంత్ శర్మ, అర్చకులు తాటికొండ వీరభద్రయ్య, రమేష్, సందీప్, వినయ్ శర్మ, శివకుమార్, శరత్ చంద్ర, శ్రావణ్, సిబ్బంది రవీందర్, నారాయణరావు, శ్రీధర్‌తో పాటు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

– పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు






**పరకాల, మే 09, ప్రజా జ్యోతి :** పరకాల మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాల పరకాలలో సెర్ప్ మహిళా సంఘాల అధ్యక్షులు, పాఠశాల హెచ్‌ఎంలతో ఏర్పాటు చేసిన కన్వర్జెన్స్ సమావేశానికి ఎంపీడీఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన గదులు, గ్రౌండ్, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని ఉచితంగా పుస్తకాలు, టిఫిన్,భోజనం,డ్రెస్ లు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం క్రింద మైనర్ రిపేర్లు, మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ మొదలగు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిందని తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సి. యం.ఓ బి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాలు సమన్వయ చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయం క్రాంతి, మండల నోడల్ అధికారి నామాని సాంబయ్య, జడ్.పి.యస్ యస్ హెచ్ ఎంలు సురేందర్, మధు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు మహిళా సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు ఇప్పించండి..

ప్రజా భవన్‌లో వినతిపత్రం ఇచ్చిన ఊర రవీందర్ రావు







**పరకాల, మే 09, ప్రజా జ్యోతి. :** పెండింగ్ బిల్లుల ఇప్పించండి అని అనుమకొండ జిల్లా నడికుడ మండల కేంద్ర తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు హైదరాబాద్ ప్రజా భవన్‌లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఫైనాన్స్ డైరెక్టర్ ఐఏఎస్ దివ్య, ప్రణాళిక సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డిలను కలిసి వినతి పత్రం ఇచ్చి, సెక్రటేరియట్ లో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ నీ కలవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ 20 నెలల నుండి డబ్బులు రాక తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేక మా కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని దయచేసి మా బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

# ఏ.ఐ.టీ.యూ.సీ బ్రాంచ్ కమిటీ మెంబర్‌గా కుమార్ యాదవ్ నియామకం

– ఫిట్ సెక్రటరీగా ఎస్ సాంబయ్య.





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 9 :** శుక్రవారం రోజున ఏ.ఐ.టీ.యూ.సీ భూపాలపల్లి బ్రాంచ్ సెక్రెటరీ మోట పలుకుల రమేష్ ఆధ్వర్యంలో ఎస్ అండ్ పి.సి ఏఐటియుసి కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటీలో బ్రాంచ్ కమిటీ మెంబర్ గా, తాత కుమార్ యాదవ్, అధ్యక్షునిగా టిఆర్ సింగ్, ఫిట్ సెక్రటరీగా సొప్పరి సాంబయ్య, కోశాధికారిగా వీరస్వామిని మరియు ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచి కమిటీ సభ్యులు తాత కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పజెప్పిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, మన యొక్క సమస్యలను పరిష్కరించడంలో నా వంతుగా సహకరిస్తానని తెలిపారు. అనంతరం కొత్తగా ఎన్నిక కాబడిన కమిటీ సభ్యులకు తోటి మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యులను మోటా పలుకుల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక జి.ఎం కు, సెక్యూరిటీ ఆఫీసర్‌కు పరిచయం చేయడం జరిగింది.

# పోలీసుల తీరును ఖండించిన జర్నలిస్టులు..


– భూపాలపల్లిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన..



**భూపాలపల్లి రూరల్ మే 9 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో జర్నలిస్టులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. ఏపీలోని విజయవాడలో 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డి నివాసంలో పోలీసులు సోదాలు చేసి భయభ్రాంతులకు గురిచేయడాన్ని స్థానిక జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లేకార్డులు చేబూని జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఏపీ ప్రభుత్వం, పోలీసుల వ్యతిరేక నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ పేరుతో సాక్షి ఎడిటర్ ఇంట్లో సోదాలు నిర్వహించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా కక్షపూరితంగానే ఎడిటర్ ఇంటికి వెళ్లి పోలీసులచే ఏపీ ప్రభుత్వం డ్రామా ప్లే చేయించిందని మండిపడ్డారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఎడిటర్లు, జర్నలిస్టులను నియంత్రించాలనుకోవడం అవివేక మన్నారు. పత్రిక స్వేచ్ఛను అడ్డుకున్న ప్రతీ రాజకీయ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు సామంతుల శ్యామ్, తడుక సుధాకర్ గౌడ్, ఎడ్ల సంతోష్, దొమ్మటి రవీందర్, తిక్క ప్రవీణ్, సారేశ్వర్ రావు, కడపాక రవి, ప్రవీణ్, శేఖర్ నాని, రాజు, వెంకన్న, పవన్, క్యాతం మహేందర్, దేవేందర్, విద్యార్థి సంఘం నాయకులు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అరులైన అందరికీ ఇళ్ళు కేటాఇస్తాం

– కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్



**చెన్నారావుపేట మే9( ప్రజా జ్యోతి) :** అరులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తామని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ అన్నారు.మండల కేంద్రం ఈర్యా తండా కి చెందిన గుగులోత్ రమాదేవిరాజ్కోటి కి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లకు ఈరోజు భూమి పూజ చేసి ముగ్గు పోశారు..ఈ సందర్భంగా నన్నెబొయిన రమేష్ యాదవ్ అరులైన ప్రతీ పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుగులోత్ నాని చేవ్వ వెంకన్న మెంతుల రమేష్ కంది నారాయణ రెడ్డి మారెల్లి కుమారస్వామి గుగులోత్ రాంధన్ రాజు కిషన్ గణేష్ నరేష్ రాజు మమత యాకమ్మ తా సలేంద్ర చారి పైడి రాజు వజ్జంతి రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక వనరులు, బడ్జెట్ కు అనుగుణంగా గ్రామ సమస్యలు పరిష్కరిస్తాం

### పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేపూర్తి

### ప్రజాజ్యోతి శీర్షికతో ముఖాముఖిలో ఎంపీడీవో శర్మ వెల్లడి

నాంపల్లి, మే08(ప్రజాజ్యోతి):
ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశానుసారం ఇళ్ళ సర్వే పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి



పివిఎస్ ఆర్కె శర్మ పేర్కొన్నారు. గురువారం నాంపల్లి లో ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ప్రజాజ్యోతి శీర్షికతో ముఖాముఖి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా ఎల్ 1 రేకులు, గుడిసె, స్లాబ్ ఇళ్ళు కలిగి ఉండడం, ఎల్ 2 అద్దె ఇంట్లో ఉండడం, ఎల్ 3 గతంలో ప్రభుత్వం నుంచి సొంత ఇళ్లు పొందినవారు.. అని మూడు రకాలుగా విభజించి మండలంలోని 32 గ్రామాలలో అర్హులను గుర్తించడం జరిగిందని వెల్లడించారు.త్వరలో అర్హులైన జాబితాను అధికారికంగా వెల్లడిస్తామని అన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి, ప్రభుత్వ ఆదేశాల మేరకు అనంతరం ఇళ్ళ నిర్మాణం చేపడుతామని అన్నారు. అలాగే మండలంలోని 32 గ్రామపంచాయతీలో పలు సమస్యలపై వివరణ కోరగా.. ప్రభుత్వం నుంచి నిధులు రావడంలేదని, ఆయా గ్రామ పంచాయతీల బడ్జెట్ నిధులను బట్టి ఒక దాని తర్వాత ఒకటి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. గత ఆరు నెలల కిందట చెక్కుల బిల్లులు ఇంతవరకు అందలేదన్నారు. ప్రస్తుతం పాలకవర్గం అందుబాటులో లేనందున ప్రత్యేక పాలన నడుస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక అధికారులు పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి ప్రతి నెల గ్రామపంచాయతీలో సాధారణ సభ ఏర్పాటు చేసి ఆయా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు, ఆర్థిక వనరులు, బడ్జెట్ కు అనుగుణంగా శానిటేషన్, నీళ్లు సదుపాయం, రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు పలు సమస్యలు లేకుండా ఆయా పంచాయతీ కార్యదర్శులతో పరిష్కరిస్తున్నామని తెలిపారు. కొత్తగా పెన్షన్లకు దరఖాస్తులు చేసుకునేవారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## చైన్ స్నాచింగ్ చేసిన మహిళ అరెస్ట్

నేరేడుచర్ల,మే 09(ప్రజా జ్యోతి):
మహిళ మెడలోంచి చైన్ చోరీ చేసిన మహిళ దొంగని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సిఐ చరమంద రాజు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో గ్రంథాలయం బజార్ కి చెందిన గుండా చంద్రకళ తన



ఇంట్లో సాయంత్రం ఒంటరిగా ఉండగా శివాజీ నగర్ కి చెందిన అమరారపు మంజుల మంచి నీళ్ళు కావాలని అడగగా చంద్రకళ తీసుకొని వస్తున్న క్రమంలో ఆమె మెడలోంచి రెండు తులాల బంగారపు తాడు లాక్కొని పారిపోవటం జరిగింది.విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం నేరస్థురాలు పట్టణ శివారులో గల బస్టాండ్ వద్ద ఉండగా పట్టుకొని తన వద్ద ఉన్న తాడుని రికవరీ చేసి రిమాండ్ కి తరలించినట్టు తెలిపారు.ఈ కేసును చేదించిన ఎస్ఐ ఎ.రవీందర్ మరియు సిబ్బంది వీరాంజనేయులు,బండి వెంకన్న, విష్ణు,శ్రీలత,సురేష్ లను సిఐ ప్రశంసించారు.

## పోలీస్ దాడులను ఖండిస్తూ జర్నలిస్ట్ ల నిరసన

మిర్యాలగూడ, మే 09,(ప్రజాజ్యోతి):
సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో పోలీసుల దాడులను ఖండిస్తూ మిర్యాలగూడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్దమిర్యాలగూడ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ కి వినతి పత్రాన్ని




అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే మీడియా పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించటం అప్రజా స్వామికమన్నారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విజయవాడ లోని సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో పోలీసులు తనిఖీలు జరపటం. కుటుంబ సభ్యులను భయభ్రాంతు లకు గురి చేయటం ఇది పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడి అని ఆరోపించారు. పత్రికల్లో వచ్చే వార్తల పట్ల ప్రభుత్వాలు స్పందించాలి సమస్య ఏదైనా ఉంటే సరి చేయాలి అంతేకానీ తమకు వ్యతిరేకంగా కథనాలు రాస్తారా అంటూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్యఅన్నారు. ఈ నిరసన కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు ఖాజా హామీదుద్దీన్. నామిరెడ్డి నరేందర్ రెడ్డి. అస్లాం. అయ్యుబ్. ఖాజా నాజీముద్దీన్. రంగా శ్రీను. బొంగరాల మట్టయ్య. బాలాజీరావు. భాస్కర్. జంగాలక్ష్మన్ యాదవ్. రామకృష్ణ. పుప్పాల యాదగిరి.రాచకోండ రమేష్. కాతోజు నాగాచారి. రాజారామ్. హరీష్. సునీల్. బంటు శేఖర్. కట్టబాబు. కందుల వెంకటేశ్వర్లు. పార్దు. నాగభూషణం. పేర్ల వెంకన్న. అశోక్. శివకృష్ణ. మాణిక్యం. ద్యైద రవి. మంద సైదులు. ఎంసీపీఐ యూ నాయకులు కాశి. సీపీఐఎం నాయకులు అంజాద్. విష్ణు తదితరులు వున్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యానికి లింగమంతుల స్వామి కళ్యాణోత్సవ ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం, మే 09(ప్రజాజ్యోతి) :
సంస్థాన్ నారాయణపురం మండలం రాజన్న బావి గ్రామంలో ఈ నెల 11న జరిగే లింగమంతుల స్వామి పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవానికి రావాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యానికి ఆహ్వానం అందజేశారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యాన్ని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, రాజన్నబావి గ్రామ ఉపసర్పంచ్ గంటా రమేష్, ఆవుల యేసు, బత్తుల సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ వాసవి యూత్ క్లబ్ సేవలు అభినందనీయం

### వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

కోదాడ టౌన్, మే 9 (ప్రజా జ్యోతి):
కోదాడ వాసవి యూత్ క్లబ్ చేస్తున్న సేవలు






అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సమాజ సేవకై వాసవి క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. మండు వేసవిలో బాటసారులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఇదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు మునుముందు మరిన్ని కొనసాగించాలని తెలిపారు.దాతలుగా ముందుకు వచ్చిన ఓరుగంటి ధనలక్ష్మి నారాయణ డైమండ్స్ జ్యువెలరీస్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఇ సి ఆఫీసర్ వంగవీటి వెంకట గురుమూర్తి, ఐపీసీ లు పబ్బా గీత, చల్ల విజయ శేఖర్, వంగవీటి లోకేష్, పోలిశెట్టి నవీన్, జగిని ప్రసాద్, డిపివో లు ఇమ్మడి సతీష్ బాబు, బండారి శ్రీనివాసరావు, రీజియన్ ఛైర్మెన్ భరత్ కుమార్, రిజియాన్ సెక్రెటరీ బోనాల సైదారావు, కొండూరు మాధవి, జోన్ చైర్మన్ లు ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి నాగరాజు, గుండా ప్రవీణ్, ఇరుకుళ్ళ చేన్నకేశవరావు,పందిరి సత్యనారాయణ, మరియు వాసవి విజయం క్లబ్ సభ్యులు, వాసవి వనిత క్లబ్ సభ్యులు, రిజైన్ 9 చైర్మన్ పైడిమర్రి సతీష్, ఆర్ఎస్ పైడిమర్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### 25 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

### 6.45 లక్షలతో వాటర్ ప్లాంట్ ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం, మే 09, (ప్రజాజ్యోతి) :



గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. 6.45 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి ఫిల్టర్ ప్లాంట్ ను ప్రారంభించారు. బిందెలలో నీటిని నింపి మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ



కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు రూపొందించింది అన్నారు. సాగు తాగు నీటిని అందించి మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అక్బర్ అలీ, ఉప్పల లింగస్వామి, జక్కిడి చంద్రారెడ్డి, బిక్షపతి నాయక్, మాధవరెడ్డి, చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్లలో విజయశ్రీ జ్యువెల్లర్స్‌లో నగలు కొల్లగొట్టిన దొంగలు

### 27తులాల బంగారు నగలు అపహరణ

మిర్యాలగూడ, మే 09,( ప్రజాజ్యోతి ):




నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో దొంగలు రెచ్చిపోయారు.నార్కట్ పల్లి - అద్దంకి రహదారిపై గ్రామం లోని ప్రధాన కూడలిలో నిత్యం రద్దీ గా ఉండే విజయశ్రీ జ్యువెల్లర్స్ లో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు షాపు షట్టర్ ధ్వంసం చేసి 27 తులాల బంగారు నగలు ఎత్తుకెళ్ళినట్లు షాప్ యజమాని కాలే బ్రహ్మయ్య స్థానిక వాడపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై బాధితులు మాట్లాడుతూ గ్రామంలో ఈనెల 11వ తారీఖున జాతర మహోత్సవాలు ఉన్నాయి, దీనికి తోడు పెళ్ళిల్ల సీజన్ కావడంతో పెద్ద ఎత్తున నగలు తయారు చేసేందుకు ఆర్డర్స్ వచ్చాయని అన్నారు. ఈ నేపథ్యంలో యధావిధిగా రాత్రి 9:30 గంటల సమయంలో షాపు మూసివేసి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. కాగా గుర్తు తెలియని దుండగులు మొదటగా షాపు వెనుక వైపు ఉన్న వెంటిలేటర్ పగలగొట్టారని కానీ మధ్యలో తలుపు ఉండటంతో అటు నుంచి లోనికి ప్రవేశించటం కష్టంగా భావించి ఇనుప రాడ్ ఉపయోగించి ముందువైపు షట్టర్ ను ఒకవైపు ధ్వంసం చేసి లోనికి ప్రవేశించిన దుండగులు మూడు బాక్స్ లలో ఉన్న 27 తులాల బంగారు నగలను ఎత్తుకెళ్లిపోయినట్లు తెలిపారు. షాప్ లో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ, దొంగలు తెలివిగా హార్డ్ డిస్క్ ను సైతం అపహరించకపోయినట్లు తెలిపారు. తెల్లవారుజామున మూడున్నర సమయంలో సీసీ కెమెరాల సిగ్నల్ సెల్ కు అందకపోవటంతో అనుమానం వచ్చి షాపు వద్ద పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గ్రహించినట్లు తెలిపారు. ఈ విషయంపై వెంటనే పోలీసులకు సమాచారం అందజేయడం తో సంఘటన స్థలానికి చేరుకొన్న రూరల్ సి. ఐ. పి ఎన్ డి ప్రసాద్, వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో నల్లగొండ నుంచి క్లూస్ టీం వచ్చి ఆదారాలు సేకరించారు. అనంతరం మిర్యాలగూడ డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు చోరీ జరిగిన విజయశ్రీ జ్యువెలర్స్ ను పరిశీలించారు.సి సి పుటేజీ దొరకుండా హార్డ్ డిస్క్ ఎత్తుకెల్లడం పై ఇది అనుభవజ్ఞులైన పాత నేరస్తుల పనిగా ప్రాథమిక అంచనాకొచ్చినట్లు పోలీసులు తెలిపారు.ఆధారాల కోసం సమీపంలో ని షాపు ల సిసి పుటేజీ పరిశీలించి వివరాలు సేకరిస్తున్నట్లు సి.ఐ. పిఎన్





డి ప్రసాద్ తెలిపారు . ఈ సంఘటనపై షాప్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కాగా దామరచర్ల లో ప్రధాన రహదారి పై రద్దీ గా ఉండే బంగారం షాపులోనే దొంగతనం జరగటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఇదే రహదారి పక్కనున్న ఏటీఎం ను దొంగలు కొల్లగొట్టి దాదాపు 27లక్షలు ఎత్తుకెల్లిన విషయం గమనార్హం. ఇంతవరకు ఆ కేసు చిక్కుముడి వీడక పోగా తిరిగి భారీ ఎత్తున బంగారం కొల్లగొట్టి దొంగలు పోలీసులకు సవాలు విసిరినట్లు అయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

### మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నాంపల్లి, మే,09(ప్రజాజ్యోతి):
దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్రస్వామి ఆలయ స్థిర ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి దేవస్థానం కమిటీ చైర్మన్ కోట రఘునందన్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని భక్తి మార్గం వైపు నడవాలన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం నాంపల్లి తాజా మాజీ జెడ్పిటిసి



సభ్యులు ఏవి రెడ్డి మాతృమూర్తి నరసమ్మ మృతి చెందగా మండలంలోని పసునూరు శివారులోని వ్యవసాయ క్షేత్రంలో ఏవి రెడ్డిని పరామర్శించి, మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, రాష్ట్ర నాయకులు గజ్జల శివారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, స్థానిక తాజా మాజీ వైస్ ఎంపీపీ పానగంటి రజినీ వెంకన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి ఆనంద్ కుమార్, మూడు రోజుల పాటు దేవస్థాన సన్నిధిలో భక్తులకు అన్నప్రసాద వితరణ దాత కుంభం మదన్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా యాట రామస్వామి ఏకగ్రీవం

మునుగోడు, మే9 (ప్రజాజ్యోతి న్యూస్):
మునుగోడు మండల కేంద్రంలో టాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా టాక్టర్స్ ఓనర్స్ అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. గతం లో పనిచేసిన అధ్యక్షుడు దుమ్మాటి శీను స్వచ్ఛందంగా తప్పుకోవడం తోటి యాట రామస్వామిని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతూ



ప్రతి ట్రాక్టర్ ఓనర్ కు ఎలాంటి సమస్య ఉన్న ముందుండి నడుస్తానని పెరిగిన డీజిల్ ధరలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మైనింగ్ ఆఫీస్ విషయంలో కూడా టాక్టర్ ఓనర్లకు సరైన మద్దతు కిరాయిలు పెంచేంతవరకు మైనింగ్ ఆప్స్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు ఉపాధ్యక్షుడు య పల్ల యాదయ్య, కార్యదర్శి మేడం బోయిన స్వామి, కోశాధికారి దొటి రాజు, అసోసియేషన్ కమిటీ సభ్యులు జక్కల స్వామి, ఉడుత నాగరాజు, ఎర్ర స్వామి నరసింహ, దొమ్మాటి రమేష్, సంపంగి కోటి, సంపంగి వెంకటేష్, ఎన్నుకోబడ్డ ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు ట్రాక్టర్ ఓనర్లు శాలువతో ఘనంగా సత్కరించారు.

## అనంతగిరి మండల సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎర్రసాని రవి ఎన్నిక

అనంతగిరి,మే 9 (ప్రజా జ్యోతి):



అనంతగిరి మండల సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎర్ర సాని రవిని అనంతగిరి మండల మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రవి గతంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా గత మూడు సంవత్సరాలుగా పనిచేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అనంతగిరి మండలంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి నాయకులను కార్యకర్తలను కలుపుకొని కృషి చేస్తానని తెలిపారు.

## నేడు జనగాం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తుకు అంతరాయం

సంస్థాన్ నారాయణపురం, మే 09, (ప్రజాజ్యోతి) :
సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామములో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ లో మూడు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ దివ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్స్టేషన్లో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తు కొనసాగుతున్నందున ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## ఘనంగా వాసవి క్లబ్ రీజనల్ సెక్రటరీ పైడిమర్రి రామారావు జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, మే 9 (ప్రజా జ్యోతి):
వాసవి క్లబ్ రీజనల్ సెక్రటరీ పైడిమర్రి రామారావు జన్మదిన







వేడుకలు శుక్రవారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడకు విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ తో కలిసి కేకుకు బదులుగా పుచ్చకాయను కోసి ఆనందోత్సవాల మధ్య రామారావుకు వాసవి క్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## రసాయనాల వాడకం తగ్గించాలి..

హాలియా,మే9(ప్రజా జ్యోతి)
వ్యవసాయ పంట పొలాల్లో దిగుబడి కోసం రైతులు రసాయనాలు వాడకం తగ్గించాలని పోషకాలతో ఉన్న ఎరువులను ఉపయోగించాలని వ్యవసాయ పరిశోధనా కేంద్రం అసిస్టెంట్



ప్రొఫెసర్ శ్రీ రమ్య, స్వాతి లు అన్నారు.రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాయుడుపాలెం గ్రామంలో కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైరు ఎదుగుదలకు అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలని తద్వారా పెట్టుబడి తగ్గుతుందని పేర్కొన్నారు.అవసరం మేరకే రసాయనాలను వాడాలని భూమితల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.పంట మార్పిడితో అధిక దిగుబడులు పొందవచ్చు అని పంట సాగు కోసం నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు.చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత,వ్యవసాయ రైతులు సర్దార్,చిరంజీవి, మోతిలాల్,లక్ష్మణ్,మల్లికార్జున్ రావు,అప్పారావు, మంద గౌతమ్ పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

## నేడు వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా




**రెంజల్, మే 09(ప్రజాజ్యోతి):** నేడు వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించునట్లు వెల్నెస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అసాద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిజామాబాద్ లో నూతనంగా ప్రారంభిస్తున్న వెల్నెస్ హాస్పిటల్ కు అవసరమాగు సిబ్బందికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగానే స్టాఫ్ నర్స్, ఓటి టెక్నీషియన్స్, 2డ్ ఏకో టెక్నీషియన్, డ్యూటీ మెడికల్ ఆఫీసర్, ఫిజియోథెరపిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎండోస్కోప్ టెక్నీషియన్, ఆక్సిజన్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, సెక్యూరిటీ ఆఫీసర్స్ మరియు తదితర విభాగాల్లో ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలియజేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించు స్థలం రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఖలీల్ వాడి,తేదీ మే 10మరియు 11.సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని హాస్పటల్ ఎండీ అసాద్ ఖాన్ తెలియజేస్తూ ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు మరియు ఫార్మసీ చేసినటువంటి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### రవాణా శాఖ మంత్రికి
## సమస్యలు విన్నవించిన రవాణా శాఖ అధికారులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 9.** రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కామారెడ్డి కి శుక్రవారం వచ్చిన సందర్భంగా వారిని షబ్బీర్ అలీ నివాసంలో కలిసి రవాణా శాఖ అధికారులు తమ సమస్యలు మంత్రికి విన్నవించుకున్నారు. రహదారి భద్రత ను పెంపొందించడానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ రవాణా శాఖ అధికారులకు హామీ ఇచ్చారు. అనంతరం రవాణా శాఖ అధికారులు ప్రభుత్వ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ముదిరాజ్ పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన





**రామారెడ్డి ప్రజా జ్యోతి (మే 09)** రామారెడ్డి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ముదిరాజుల కుల దైవం నూతనంగా పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన శుక్రవారం మంత్రోచ్చారణ వేదమంత్రాలతో పురోహితులతో అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యొక్క ఆలయానికి ముదిరాజ్ సంఘ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. తదుపరి ఆలయ నిర్మాణానికి సంబంధించి ప్రణాళికను చర్చించారు. ఈ యొక్క కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షుడు గురజకుంట స్వామి వారి పాలకవర్గ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో, అదేవిధంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైండ్ల నర్సింలు వారి పాలకవర్గం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క ఆలయం సుమారు కోటి 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సందర్భంగా భక్తులు వారి యొక్క సహాయ సహకారాలు ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా అందించి అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో వేద పండితులు, పురోహితులు ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### భూ భారతి చట్టం ప్రకారం వచ్చిన
## అర్జీలను చట్ట ప్రకారం పరిశీలించి చర్యలు చేపట్టాలి
### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 9.** శుక్రవారం లింగంపేట్ ఎంపీడీఓ సమావేశ మందిరంలో రెవిన్యూ టీమ్ లతో సమావేశం నిర్వహించారు. గత నెల 17 నుండి 30 వరకు లింగంపేట్ మండలంలో భూ భారతి చట్టం ప్రకారం 23 రెవిన్యూ గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవిన్యూ సదస్సులు నిర్వహించి భూములకు సంబంధించిన అర్జీలను స్వీర్ణించారని, అట్టి చట్టం ప్రకారం 4225 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆయా అర్జీలను పరిశీలించి పరిష్కరించడానికి 9 టీమ్ లను ఏర్పాటు చేసి, దరఖాస్తుల ప్రకారం భూములను పరిశీలించడం జరుగుచున్నదని తెలిపారు. ఇప్పటి వరకు 1443 దరఖాస్తులకు సంబంధించిన క్షేత్ర పర్యటన చేసి భూములను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మిగతా దరఖాస్తు లకు సంబంధించిన వాటిని త్వరగా పరిశీలించాలని అన్నారు. అటవీ క్షేత్రాల్లోనూ భూముల ను జాయింట్ సర్వే చేయాలనీ సూచించారు. దీర్ఘకాలిక పెండింగు దరఖాస్తులను కూడా పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ ప్రభాకర్, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు శ్రీనివాస్, అటవీ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసీల్దార్లు, రెవిన్యూ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలమంచిలి శ్రీనివాస్ కాంగ్రెస్ నుండి పార్టీ అవుట్
### – ఎలమంచిలి పై వేటు వేసిన అధిష్టానం

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 09.** యలమంచిలి శ్రీనివాస్ రావు ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అమాయకులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతు గందరగోళం సృష్టిస్తున్న బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సత్యనారాయణ పూరం గ్రామానికి చెందిన యలమంచిలి శ్రీనివాసరావు అనే వ్యక్తి కి ఈ నెల తేది 5 మే 2025 రోజున పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నందుకు వివరణ ఇవ్వాలని వివరణ కోరుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఇటీవల నోటీస్ జారీ చేయగా యలమంచిలి శ్రీనివాస రావు నుంచి ఏలాంటి సమాధానాలు ఇవ్వకపోగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి మరియు కమిటీ సభ్యులు బాన్సువాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకుని నాయకులు కార్యకర్తల అభిప్రాయాల మేరకు ఈరోజు 09 మే 2025 నాడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరు (06) సంవత్సరాల పాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసారు. కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.



## 'భూభారతి' దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలి
### – కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





**ఆర్మూర్,మే 09 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపదికన నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని ఎనిమిది గ్రామాలలో నిర్వహించిన రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. శుక్రవారం ఆర్మూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశమై భూభారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 5 నుండి 8వ తేదీ వరకు మెండోరా మండలంలోని 8 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల సందర్భంగా 706 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని హితవు పలికారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారని అన్నారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులో వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. అందులోనూ పైలట్ ప్రాతిపదికన నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కావడం వల్ల అందరి దృష్టి కేంద్రీకృతం అయి ఉంటుందని, ఏ చిన్న అవకతవకలకు తావు కల్పించినా ప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హితవు పలికారు. కావాలని తప్పిదాలకు తావు కల్పిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండా నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలి కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీ దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, సాధారణ విచారణలు మాత్రమే జరపాలని, హైకోర్టులో స్టే తొలగిన మీదట, ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా, పీ.ఓ.టీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే దరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ఈ నెల 12 నుండి దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియలు చేపట్టి, వారం రోజుల్లో పూర్తి చేయాలని, ఈ నెల 20 వ తేదీ లోపు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని దరఖాస్తుల విచారణ పూర్తి కావాలని రెవెన్యూ బృందాలకు గడువు విధించారు. క్షేత్రస్థాయి విచారణలో జాప్యానికి తావులేకుండా ఇతర మండలాల సర్వేయర్ల కూడా పైలెట్ మండలానికి కేటాయిస్తామని, రెవెన్యూ బృందాలు సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత గడువులోపు దరఖాస్తుల పరిశీలన, విచారణలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు

**ఆర్మూర్, మే 09ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ , మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో సాయిరాం, పదవి విరమణ తర్వాత ఖాళీ అయిన స్థానంలో



కొత్త ఎంపీడీవో గా ఎం బ్రహ్మానందం, బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఆర్మూర్ ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ గా విధులు నిర్వహించారు. పనిచేసిన చోటుకే ఎంపీడీవో గా రావడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీడీవో అన్నారు. పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రతి ఒకరికి అందుబాటులో ఉండి పనులు చేస్తానని ఆయన తెలిపారు.

### అప్పులు తీర్చలేక
## ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

**ఆర్మూర్, మే 09ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్, చేసిన అప్పులకు



సతమతమై బిక్షపతి,వయసు 65 సంవత్సరాలు గత కొన్ని సంవత్సరాలుగా అంకాపూర్ గ్రామంలో నివాసం ఉంటూ వ్యవసాయ కూలిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.తనకి గతంలో ఉన్న అప్పుల గురించి నిత్యం బాధపడుతూ క్షణికావేశంలో వేప చెట్టుకు నైలాన్ తాడు తోఉరివేసుకొని చనిపోయినాడు అని మృతుని భార్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ, తెలిపారు.

### యుద్ధంలో విజయకేతనం ఎగరాలని
## కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు



**రామారెడ్డి ప్రజా జ్యోతి (మే 09)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఉభయ గ్రామాల లు ఇసన్న పల్లి, రామారెడ్డి గ్రామాలలో వెలసిన ప్రఖ్యాత ప్రసిద్ధి చెందిన శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానంలో శుక్రవారం సింధూర్ ఆపరేషన్ భారతదేశం తలపెట్టిన యుద్ధంలో విజయకేతనం ఎగరవేయాలని శ్రీ కాలభైరవ స్వామి కి అభిషేక కార్యక్రమం సింధూర పూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ యొక్క కార్యక్రమంలో సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి, ఆలయ ఈవో ప్రభు గుప్తా , అసిస్టెంట్ లక్ష్మణ్, నాగరాజు, భరత్, అర్చకులు సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.

### విధి నిర్వహణలో మరణించిన పోలీసు
## వడ్ల శ్రీధర్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాము
### – రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 9.** పాల్వంచ మండల కేంద్రానికి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ అంత్యక్రియల్లో పాల్గొనడానికి శుక్రవారం పాల్వంచకు వచ్చిన మంత్రి మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వడ్ల శ్రీధర్ కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. చర్చల ద్వారా సమస్యలు పరిస్కరించుకోవాలని, హింసా మార్గాన్ని విడనాడాలని ఆయన అన్నారు. మరణించిన శ్రీధర్ కుటుంబానికి 2.17 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందజేయ బడుతుందని తెలిపారు. తొలుత శ్రీధర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సురేష్ షెట్కర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, శాసన సభ్యులు మదన్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ లు పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం.పోలీసు గౌరవ వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేహ్యాండ్ కమాండర్ ఆపరేషన్ రాఘవెందర్ రెడ్డి, ఓ ఎస్ డి, దయానంద్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డి.ఎస్.పి శంకరయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వి.విక్టర్, ఆర్డీఓ వీణ, పోలీసు, రెవిన్యూ, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే కేటాయిస్తాం
### – డిఎల్పీవో సురేందర్





**నాగిరెడ్డిపేట్,మే9(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ అర్హులైన నిరుపేదలకు కేటాయిస్తామని డిఎల్పీవో సురేందర్ అన్నారు. వదలపర్తి గ్రామస్థులు గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మంగళవారం ఎంపీడీఓకు వినతి పత్రం ఇవ్వడంతో శుక్రవారం డిఎల్పీవో సురేందర్ గ్రామంలో సందర్శించి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన కుటుంబాలను పరిశీలించారు. ఈ సందర్బంగా డిఎల్పీవో సురేందర్ గ్రామాపంచాయితీ కార్యాలయంలో గ్రామస్థులతో సమీక్షా సమావేశం నిర్వహిచారు.డిఎల్పీవో సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒకపక్కా ఇల్లులేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని చెప్తుంటే గ్రామా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాత్రం అవేమి పట్టవు అన్నట్టుగా వ్యవహరించారని గ్రామస్థులు ఆరోపించారని వదలపర్తి గ్రామానికి 17 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిని పూర్తిగా పూరిగుడిసె, ఇండ్లు లేని నిరుపేదలకు అందించాలని గ్రామస్థుల సూచనా మేరకు ఇండ్లు లేని నిరుపేదలకు 10 మంది లబ్దిదారులను గుర్తించి 07 మంది లబ్ధిదారుల అనర్హులని రూపొందించామని అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వారి వెంట ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,ఏఈ పిచ్చయ్య, పంచాయతీ కార్యదర్శి అజీమ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ




**రాజంపేట మే 9 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచే లక్ష్యంతో గ్రామ స్వరాజ్య సంస్థ, ఎస్బిఐ బ్యాంకు సౌజన్యంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని రాజంపేట మండల కేంద్రంలో ఏప్రిల్ 15న ప్రారంభించారు. శుక్రవారం ఈ శిక్షణ కేంద్రంలో భాగంగా 25 మంది శిక్షణార్థులకు సబ్సిడీపై కేవలం రూ. 6,500కే కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి శిక్షణార్థులకు కుట్టు మిషన్లను చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని మహిళలు పూర్తిగా వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజా స్వరాజ్య సంస్థ మండల కోఆర్డినేటర్ ఎం. పద్మ, పంచాయతీ కార్యదర్శి అశోక్, మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం పై చాకరిమెట్ల దేవస్థానంలో ప్రత్యేక పూజలు

### దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో పూజలు

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 09:
రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామపంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం నాడు నర్సాపూర్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప మారుతి క్లాత్ స్టోర్స్ యాజమాని కె,ఆంజనేయులు





స్వామి,సహకారంతో శ్రీ సహకార ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వ హించడం జరిగింది. భారత్,పాకిస్తాన్,సరిహద్దుల్లో ఆపరేషన్ నిర్వహిస్తున్న త్రివిధ దళాలు విజయం సాధించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామి జి ( హనుమత్ ఉపాసకులు) చేతుల మీదుగా శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారికి శతఘట్టాభిషేకం నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సామాన్య భక్తులతో పాటు,హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ మహోన్నత కార్యక్రమం నిర్వహించడం వల్ల చాకరిమెట్ల దేవస్థానం పరిసరాలన్నీ భక్తితో కళకళలాడాయి.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఫౌండర్ చైర్మన్ భాస్కరాయుని ఆంజనేయ శర్మ.కార్య నిర్వహణ అధికారి సారా శ్రీనివాస్,ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ,అర్చకులు ప్రభు రాజా శర్మ,దేవి శ్రీ శర్మ,సిబ్బంది, రామకృష్ణ,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## గురు పీఠంకు 51 వేల విరాళం అందజేసిన సెంచరీ హాస్పిటల్స్ ఎండి వేణుగోపాల్

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 09:
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో గల శ్రీ గురు పీఠం లో నూతనంగా నిర్మించిన దేవాలయాలలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి సాయిబాబా పంచమటి విగ్రహాలను జూన్ 5వ తేదీన జరగబోయే ప్రతిష్టాపన కార్యక్రమానికి గాను రాష్ట్ర రాజధాని నగరంలోని సెంచరీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్ 51 వేల రూపాయలను విరాళంగా అందజేసినట్లు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గోని శివకుమార్ గౌడ్ తెలిపారు.సెంచరీ హాస్పిటల్స్ ఎండి తోపాటు వారి



కుటుంబ సభ్యులను శ్రీ దత్తాత్రేయ మహాస్వామి శ్రీ షిరిడి సాయిబాబా నాథులు, రక్షించాలని,వారందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ పీఠం తరపున కోరుతున్నట్లు శివకుమార్ గౌడ్ మీడియాకు తెలిపారు.శ్రీ గురు పీఠం కు విరాళం అందజేసిన డాక్టర్ వేణుగోపాల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు శ్రీ గురు పీఠం తరపున శివకుమార్ గౌడ్ తెలిపారు .

## వాసవి కన్యకా పరమేశ్వరి మాతను దర్శించుకున్న పబ్బ మహేష్ గుప్తా

**అమ్మవారి ఆలయానికి రెండు లక్షల విరాళం అందజేసిన మహేష్ గుప్తా.**

శివ్వంపేట ప్రజాజ్యోతి మే09:
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలో ఆర్యవైశ్య సంఘం



ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి అమ్మవారిని శివ్వంపేట మండల మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బా మహేష్ గుప్తా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజలు పాల్గొన్న మహేష్ గుప్తా తీర్థప్రసాదాలు సికస్వీకరించారు.నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయానికి మహేష్ గుప్తా తన వంతుగా రెండు లక్షల రూపాయలు నిర్వాహకులకు విరాళంగా అందజేయడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్న మహేష్ గుప్తాను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి మెమెంటోను బహూకరించారు.భక్తి భావం కలిగిన మహేష్ గుప్తాను ఆర్యవైశ్యమ సంఘం సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఇమ్మడి శ్రీనివాస్,జ్ఞానేశ్వర్ గుప్తా,పరమేశ్వర గుప్తా,మాజీ జెడ్పీటీసీ సభ్యులు శ్రీనివాస్ గుప్తా,పరమేశ్వర్ గుప్తా,మురళీధర్ గుప్తా,రాము గుప్త,విటల్ గుప్తా,గంగయ్య పల్లి పవన్ గుప్తా,నోముల సుధాకర్,మాజీ సర్పంచ్ గైనబైటి శ్రీనివాస్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## శిక్షణ తరగతులను డివిజన్ కేంద్రాలలో నిర్వహించాలి

### పిఆర్ టీయుటీ ఎస్ జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ

మెదక్ (ప్రజాజ్యోతి):
ఉపాధ్యాయులకు ప్రభుత్వం వేసవి సెలవుల్లో ఇస్తున్నటువంటి శిక్షణ తరగతులను జిల్లా కేంద్రంలో కాకుండా డివిజనల్ కేంద్రాలలో ఏర్పాటు చేయాలని మండల స్థాయిలో ఇచ్చే శిక్షణ తరగతులను రవాణా సౌకర్యాల దృష్ట్యా వేసవి తీవ్రత దృష్ట్యా రెండు మూడు మండలాలను కలిపి ఒకే దగ్గర శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని కొందరు ఉపాధ్యాయులు



అత్యవసర పనుల దృష్ట్యా ఒక స్పెల్ కు హాజరు కాలేక పోతే రెండవ స్పెల్ అనుమతించాలని పిఆర్టియు టియస్ మెదక్ జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ ,సామ్యా నాయక్ లు జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ను కోరారు.అందుకు గానూ డి ఈ ఓ జిల్లా శాఖ ఇతర అధికారులతో చర్చించి సరైన నిర్ణయం తీసుకుంటానని వారికి చెప్పారు.

## జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా రవీందర్ రెడ్డి

### సిద్దిపేట దిశా కమిటీ సభ్యుడిగా రవీందర్ రెడ్డి నియామకం

రాయపోల్ మే 9 ప్రజా జ్యోతి:
జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం లక్ష్యంగా రూపొందించిన దిశ కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయం మరియు పర్యవేక్షణ కమిటీ) లో రాయపోల్ మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు భాగన్నగారి రవీందర్ రెడ్డి సభ్యునిగా నామినేట్ అవడం ఆయన రాజకీయ జీవితంలో మరొక ముఖ్య ఘట్టంగా నిలిచింది. ఈ కమిటీలో సభ్యునిగా ఆయన నియామకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, జిల్లా పార్లమెంట్ సభ్యుడు శ్రీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ నెల 16వ తేదీన సిద్దిపేటలో నిర్వహించనున్న దిశ విస్తృత స్థాయి సమావేశానికి ఆయనకు అధికారిక ఆహ్వానం అందగా, తొలిసారి ఆయన ఈ కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు.



ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా మారే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. సామాజిక సేవ భావనతో నా ప్రయాణం ప్రారంభమై, రాజకీయ కార్యకర్తగా గ్రామీణ ప్రజల గొంతుకను అధికార యంత్రాంగానికి వినిపించే పర్యవేక్షణలో భాగమైన ఈ కమిటీకి ఎంపిక కావడం గర్వంగా ఉంది అని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు గారు ఉపాధ్యాయుడిగా, జర్నలిస్ట్, న్యాయవాది, శాసనసభ్యుడు, ఇప్పుడు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజాసేవలో నిలబడ్డ అత్యంత మేధావి, అటువంటి నేత నేతృత్వంలోని బృందంలో పనిచేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నన్ను ఈ స్థానానికి ఎంపిక చేసి నన్ను విశ్వసించిన వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ప్రజల సమస్యలపై సున్నితంగా స్పందించి, అధికారులతో సమన్వయం చేసి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను తీసుకుంటున్నాను అని అన్నారు.జిల్లాలో పట్టణాలు కొంత అభివృద్ధి దిశగా సాగుతున్నా, ఇంకా అనేక గ్రామాలు చాలా వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నాయి. నా శ్రద్ధ అంతా గ్రామీణ ప్రాంతాలపైనే ఉంటుంది. ప్రజల వాణిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎంపీ గారి సహకారంతో కేంద్ర పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయించే దిశగా పనిచేస్తాను. అభివృద్ధి ఓ పట్టణానికి పరిమితం కాకుండా చివరి గ్రామానికీ చేరేలా చేయడమే నా ధ్యేయం అని స్పష్టం చేశారు.చివరిగాతన రాజకీయ ప్రస్థానంలో ముందుకు నడిపించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, మండల-జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ. నా ప్రయాణం ఒక వ్యక్తిగత ప్రయాణం కాదని, అది సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సాగుతున్న సాధన అని భావిస్తున్నాను. నన్ను నమ్మిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తాను అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు.

## నిరుపేద వధువుకు పుస్తెమట్టెలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాల రామాగౌడ్

రాయపోల్, మే 9, ప్రజాజ్యోతి:
నిరుపేద ప్రజల కష్టసుఖాలలో మానవత్వంతో ఆదుకోవడమే నిజమైన ప్రజాసేవ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామా



గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అర్పిత దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా నిరుపేద నవ వధువుకు మానవత్వంతో పుస్తే మెట్టెలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. శుక్రవారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బందారం మైసవ్వ- సాయిలు దంపతుల కూతురు తేజస్విని వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆడపిల్ల పెళ్లిజేయడం తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారిందని, అలాంటి పరిస్థితులలో మంతూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బందారం మైసవ్వ- సాయిలు దంపతులు వారి కూతురు తేజస్విని వివాహం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని ఉద్దేశంతో పుస్తే మెట్టెలు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారం మల్లేశం, ఈరమైన యాదగిరి, నర్సింలు, బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత

ప్రజాజ్యోతి, వర్గల్:



వర్గల్ మండల కేంద్రంలో అతి ప్రాచీనమైన శ్రీ రుక్మిణి సత్యభామ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో పదో తారీకు శనివారం నుండి జరగనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ ప్రధాన అర్చకులు వేదాంత మురళీధరాచార్యులు ఆలయ పునర్నిర్మాణ దాతలు టేకులపల్లి రామ్ రెడ్డి లు శ్రీ విద్యా సరస్వతి శనేశ్వరాలయాల వ్యవస్థాపక చైర్మన్ యయవరం చంద్రశేఖర సిద్ధాంతి గారికి అందజేయడం జరిగినది ఆహ్వానం అందుకున్న ఆయన సానుకూలంగా స్పందించి బ్రహ్మోత్సవాల్లో కచ్చితంగా పాల్గొంటారని వారికి హామీ ఇచ్చారు అమ్మవారి దేవాలయం తరపున కళ్యాణ వస్త్రములు అందజేస్తామని వారు తెలిపారు

## కేంద్ర ప్రభుత్వనికి రాజకీయాలకు అతీతంగా మేము అండగా ఉంటాం

### -ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, మే 09, ప్రజాజ్యోతి
ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో భారత్ సైన్యానికి సంఘీభావం తెలిపే విధంగా పార్టీలకు అతీతంగా శుక్రవారం రోజన ప్రభుత్వ విప్ -ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది చౌరస్తా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన సైనిక చర్యకు ఏఐసిసి అగ్రనాయకులు రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గే ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియజేయడం జరుగుతుందని,కేంద్ర ప్రభుత్వనికి రాజకీయాలకు అతీతంగా మేము అండగా ఉ





నుండి గాంధీ చౌరస్తా వరకు సంఘీభావ ర్యాలీనీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో విప్ లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ పార్టీల నాయకులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నంది చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు జాతీయ జెండాలను పట్టుకొని పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీనీ నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ పహల్గాంలో అమాయక భారతీయులను పాకిస్తాన్ తీవ్రవాదులు కాల్చి చంపిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తుంటామని,తీవ్రవాదులను పోషించుకుంటూ దాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ కి బుద్ధి చెప్పే విధానంగా సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన సైనిక చర్యను హర్షిస్తున్నామని,భారత దేశ రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వనికి మేము అండగా ఉంటామని,వారు ఎటువంటి చర్యలు తీసుకున్న దానికి మా మద్దతు ప్రకటిస్తామని,భారత దేశం వైపు కన్నెత్తి చూడటానికే పాకిస్థాన్ కి వెన్నులో వణుకు పుట్టే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## భూమి మ్యాప్ సిద్ధం చేయాలి

జగదేవపూర్: మే 09(ప్రజాజ్యోతి)
పరిశ్రమలకు అనుకూలమైన భూమి మ్యాపును సిద్ధం చేసి వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్ మన చౌదరి రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. జగదేవపూర్ మండలం మునిగడప పరిధిలోని పలుగుగడ్డ మాందాపూర్ గ్రామ సమీపంలో గల సర్వే నంబర్ 4 15లో గల 412



ఎకరాల ప్రభుత్వ భూమిని శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలకు అనుకూలమైనటువంటి భూములను వివరాలను సేకరించి మ్యాప్ సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. అలాగే భూమి చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. భూమి మ్యాప్ ని సిద్ధం చేసిన అనంతరం టీజీఐఐసి వారికి అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, డి సి హెచ్ అన్నపూర్ణ, తహశీల్దార్ నిర్మల డిప్యూటీ తహశీల్దారు రఘువీరారెడ్డి టిజిఐసీసీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి అర్థికసాయం

మర్కూక్, మే 09(ప్రజాజ్యోతి ):
మండల కేంద్రమైన జగదేవపూర్ గ్రామానికి చెందిన మీసాల ఉప్పలమ్మ (68) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినది శుక్రవారం బీఆర్ఎస్ బీసీ



సెల్ మర్కూక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కూక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, నాయకులు మహేష్, తదితరులున్నారు.

## సైనికులకు మద్దతుగా రామకోటి సంస్థ పూజలు

**అద్దాల మందిరంలోని సీతారాములకు అభిషేకాలు నిర్వహించిన రామకోటి రామరాజు**

గజ్వేల్, ప్రజాజ్యోతి, మే 09:
ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యం పాకిస్తాన్



పై విజయం సాధించాలని కోరుతూ శుక్రవారం శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద సీతారాములకు లిఖిత శ్రీరామ నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా సైన్యానికి మద్దతుగా ఇవ్వాలని పూజలు నిర్వహించాలని దేవాదయశాఖ సూచన మేరకు అద్దాల మందిరం వద్ద పూజలు నిర్వహించామన్నారు. ప్రతి సైనికుడు విరోచితంగా పోరాడి పాకిస్తాన్ పై విజయం సాధించాలని కోరామన్నారు. ఆపరేషన్ సింధూర్ 2 విజయం తప్పకుండ సాధిస్తుందని, భారత్ ఎదురులేని శక్తిగా ఎదుగుతుందన్నారు.

## రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాజ్యోతి , వర్గల్:
వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ విద్యా సరస్వతి ఆలయ సమీపంలో మూలమలుపు వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని నా సంఘటనలో ఇద్దరికీ గాయాలు కాగా వారిద్దరిని దేగల సురేష్ అయ్యగార్ల హరీష్ గా గుర్తించి వారిని ప్రథమ చికిత్స కొరకు గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు ఆ పై మెరుగైన చికిత్స కొరకు ఆర్ వి ఎం ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతున్నారు.



## ఇండి గ్లోబల్ అవార్డు గ్రహీత ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ షఫీకి సన్మానం

**పరిగి, మే 09 (ప్రజాజ్యోతి) :** దోమ మండలంలోని బొంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి షఫీ ఇండో గ్లోబల్ ఎడ్యుకేషనల్ ఫెస్టివల్ 2025 అవార్డును ఇటీవల హైదరాబాదులో అందుకోవడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ముస్లిం మైనార్టీ ఎంప్లాయిస్ వర్కింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఎండి షఫీ ని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బొంపల్లి ప్రాథమిక పాఠశాలలో గత మార్చి నెలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎడ్యుకేషన్, జిల్లా విద్యాధికారిని డిఓ చే ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర బృందము విద్యార్థులను పరిశీలించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎడ్యుకేషన్ పాఠశాలలో చక్కగా అమలు చేస్తున్నట్లు ధృవీకరించారు. బడి బయట పిల్లలు ఎవ్వరూ లేనివిధంగా 100% ఎన్రోల్ న్మెంట్ సాధించారు. వికారాబాద్ జిల్లా నుంచి కేవలము బొంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎండి షఫీ కి అవార్డు రావడం ఎంతో గర్వకారణం అని మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మోయిస్ ఖాన్ అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి జాంగిర్, ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ, ఆర్థిక కార్యదర్శి నజీర్, ఎంప్లాయిస్ కాజా షరీఫ్, ఇబ్రహీం, ఎండి ఇసాక్, నజీర్, యూసుఫ్, ఖాసిం, జలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో మన ప్రియతమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 9(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## ఆంజనేయ వర్మ మరియు ఆవుల జగదీశ్ యాదవ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

**తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ మే 9(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ సీనియర్ కాం గ్రెస్ నాయకులు ఆంజనేయ వర్మ, ఆవుల జగదీశ్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వదం తీసుకోవడం జరిగింది. అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, రాజి రెడ్డి, మెడ శ్రీనివాస్ రావు, భాస్కర్, ధర్మేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట

- వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు వేయాలి
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 09 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం జూకల్ గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, అన్నదాతల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం అన్నదాతలకు ఎంతో మేలు కలిగించేది అన్నారు. ఆరుగలం కష్టపడి పనిచేసే రైతన్న చేసే కష్టం అవగాహనతో కూడినది అయితే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. మన ముంగిటికే శాస్త్రవేత్తలు వచ్చి పంటలు ఎలా పండించాలి అధిక దిగుబడి ఎలా తీసుకురావాలి అనే అవగాహన కల్పించడం ఎంతో సంతోషం అన్నారు. రైతులు నిరంతరం శాస్త్రవేత్తలు చెప్పిన సూచనలు పాటిస్తూ మేలు రకమైన పంటలు పండిస్తూ అధిక దిగుబడికి కృషి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సంకల్పంతో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా కార్యక్రమం తీసుకువచ్చి పెట్టుబడి సాయం కూడా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఓ నరసింహారావు, ప్రోగ్రామ్ ఇన్చార్జి వాణి, ఏడిఏ కవిత,పిఏసిఎస్ చైర్మెన్ శ్రవణ్ కుమార్ గౌడ్, మాజీ జెడ్పిటీసీ నీరటీ తన్వీరాజ్, మాజీ సర్పంచ్ నరసమ్మ, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సత్యానందం,నీరటీ రాజు,దండు ఇస్తారి, శ్రీకాంత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, ఆనంద్ రమేష్ యాదవ్,జుర్కి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామకృష్ణ నృత్య మందిరం 5వ వార్షికోత్సవ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 09 (ప్రజా జ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామంలో గల శ్రీ రామకృష్ణ నృత్య మందిరం ఐదో వార్షికోత్సవ వేడుకలు, నృత్య గురువు కీర్తిశేషులు ఎల్లా జోస్యుల రామకృష్ణ సంస్మరణ కార్యక్రమాలు నిర్వాహకులు టేకి.ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని నందమూరి తారకరామారావు ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ జర్నలిస్టు రచయిత్రి కవయిత్రి విజయలక్ష్మి కార్యక్రమానికి సభాధ్యక్షుత వహించగా విశిష్ట అతిథిగా దత్త పీఠం బర్దిపూర్ శ్రీశ్రీశ్రీ 1008 మహా మండలేశ్వర డా: మహంతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్, ఆత్మీయ అతిథులుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డర్ పర్యావరణ వేత్త శ్రీ పెండెం కృష్ణ కుమార్, సంగీత విద్వన్మణి,సంగీత విద్యాంసురాలు శ్రీమతి జయలక్ష్మి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ శ్రీమతి టి. అనురాధ పర్యవేక్షణలో విద్యార్థినిలు కృషిత, వైష్ణవి, మీనా, వాహినిప్రియ, తన్వి, శ్రేయ, లాస్య శ్రీ, హంశ్రుత, మైథిలి, శాన్వి, శ్రేష్ట గిరిరాజసుత, ముద్దుగారే యశోద, అదిగో అల్లదిగో, మాణిక్య వీణ, నాదా తను విషయం కృషిత, స్వాగతం కృష్ణ, అమ్మ ఆనందదాయని, నరసింహస్వామి కౌత్వం, కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు, జగడపు చనవుల జాజర వంటి భక్తి గీతాలపై ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ అతిథులు మాట్లాడుతూ కీర్తిశేషులు యల్లా జోస్యుల రామకృష్ణ సుప్రసిద్ధ కూచిపూడి నృత్య గురువు అని, విజయవాడలో నివసించిన ఆయన రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రదర్శనలు ఇచ్చి ఎంతోమంది నిష్ణాతులైన నృత్య కళాకారులుగా తీర్చిదిద్దారన్నారు. అంతటి మహానుభావుడు వద్ద కూచిపూడి నృత్యాన్ని, శ్రీరామచంద్రమూర్తి వద్ద భారత నాట్యాన్ని అవసరం నేర్చుకున్న వారిలో ముఖ్యులు డాన్స్ టీచర్ శ్రీమతి అనురాధ అన్నారు. మునగనూరు గ్రామంలోని వారి స్వగృహంలో తన గురువుగారు పేరుమీద నృత్యం మందిరాన్ని ఏర్పాటు చేసి అనేకమంది విద్యార్థులకు నాట్యాన్ని నేర్పిస్తున్నారు. హైదరాబాద్ విచ్చేశాక ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు శ్రీ భాగవతుల సేతురామ్ వద్ద కూచిపూడి నృత్యంలో మరింత శిక్షణ పొందారన్నారు, ప్రస్తుతం కింగ్ కోటి లోని శ్రీ వాసవి కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ లో నృత్య అధ్యాపకులుగా ఉద్యోగం చేస్తూ, ఇంటి వద్ద విద్యార్థినిలకు నృత్య ప్రదర్శనలో శిక్షణ ఇస్తూ నాట్య కళాకారులను తయారు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ప్రారంభమైన ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

**– యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో డీఈఓ వినతి పత్రం – యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి**




**సంగారెడ్డి, మే 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి డిఇఓ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ, జిల్లాలో అనుమతులు లేకుండా ప్రవేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని %ఈజూం%కి వినతిపత్రంజ సమర్పించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేటు స్కూల్లో యాజమాన్యాలు తప్పుడు ప్రచారం చేస్తూ, విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేసే పద్ధతుల్లో కొత్త కొత్త విధానాలను వెతుకొని స్కూళ్లను ప్రారంభిస్తున్నారు.

అనుమతి రాకున్నా స్కూల్లను ప్రారంభించి విచ్చలవిడిగా ప్రచారం చేస్తున్నారు. స్థానిక విద్యాధి కారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు.

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘటించి ఇష్టానుసారంగా ప్రచారాలు నిర్వహిస్తూ విద్యను వ్యాపార వస్తువుగా మారుస్తున్న యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ వద్దకు వెళ్లి విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు అడిగితే మేము అప్లికేషన్ పెట్టుకున్నాం పర్మిషన్ వస్తుంది అని చెప్తూ మోసగిస్తున్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న ప్రైవేట్ స్కూళ్లపై యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. విద్యకు చట్టాన్ని ఉల్లంఘటించి వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు. జిల్లాలో పదుల సంఖ్యలో కొత్త ప్రైవేటు స్కూల్స్ ప్రారంభం చేసుకుని అంగు ఆర్భాటాలతో విద్యార్థులను తల్లిదండ్రులను మోసగిస్తున్నారు. ఇలాంటి వారిపై సమగ్రన విచారణ చేసి చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని.

దీనికోసం తక్షణమే సమగ్ర విచారణ జరపాలని సూచించారు. డీఈఓ గారు స్పందించి తక్షణమే వాటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యుత్తమ పరుపుల తయారీదారు సెర్టా, తెలంగాణలో మొట్టమొదటి ప్రత్యేకమైన సెర్టా షోరూమ్‌ను నగరంలోని ఖాజాగూడలో ప్రారంభం

**మీరు త్వరగా నిద్రపోవాలనుకుంటే, సెర్టా అంటార్కిటిక్‌ని ప్రయత్నించండి అని అంకిత్ గోయల్ చెప్పారు**

**శేరిలింగంపల్లి,మే 09 (ప్రజాజ్యోతి):** ప్రపంచంలోనే అతిపెద్ద,విశ్వసనీయమైన మ్యాట్రెస్ (పరుపుల) తయారీ సంస్థ సెర్టా తెలంగాణ రాష్ట్రంలోని తమ తొలి ఎక్స్క్లూజివ్ షోరూమ్‌ను హైదరాబాద్ ఖాజాగూడ లో శుక్రవారం ప్రారంభించింది. ఈ గ్రాండ్ ఓపెనింగ్‌ను సెర్టా ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నితిన్ గుప్తా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ & మార్కెటింగ్ డైరెక్టర్ ఎస్.కె. మల్హోత్రా,సేల్స్ హెడ్ ఉదయ్ దుబే స్థానిక భాగస్వామి డెకర్ వరల్డ్ సిలెక్ట్‌కి చెందిన అంకిత్ గోయల్ హాజరయ్యారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి అనేక మంది ప్రముఖ ఆర్కిటెక్ట్స్, ఇంటీరియర్ డిజైనర్లు, ఇండస్ట్రీ నిపుణులు హాజరైనారు. వారాహమూర్తి ఫ్లెక్సిరబ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే న్యూ ఢిల్లీకి చెందిన సంస్థ, సెర్టా బ్రాండ్‌కు ఇండియాలో లైసెన్స్ పొందిన




తయారీదారు. సెర్టా బ్రాండ్‌కి 90 సంవత్సరాల చరిత్ర ఉంది, ఇది 150 కంటే ఎక్కువ దేశాల్లో అందుబాటులో ఉంది. ఇది పోచర్ పెర్ఫెక్ట్ స్పైరల్ స్ప్రింగ్ టెక్నాలజీ,ఎయిర్ సపోర్ట్ ఫోమ్ వంటి ఆధునిక సాంకేతికతలతో పేరుగాంచింది.తెలంగాణ మార్కెట్‌పై దృష్టి–రూ.200 కోట్ల టర్నోవర్ లక్ష్యంఈ సందర్భంగా మాట్లాడుతూ,నితిన్ గుప్త తెలిపారు,తదుపరి 12 నెలల్లో హైదరాబాద్‌లో ఐదు ఎక్స్క్లూజివ్ స్టోర్లను, అలాగే వచ్చే రెండేళ్లలో తెలంగాణలో మొత్తం 10 స్టోర్లను ప్రారంభించాలనే మా లక్ష్యం ఉంది. దీంతో పాటు టర్నోవర్‌ను ప్రస్తుతం ఉన్న రూ.100 కోట్ల నుంచి రూ.200 కోట్లకు పెంచాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ షోరూమ్‌లో అత్యంత ప్రీమియం ఉత్పత్తులైన సెర్టా ఆర్కిక్ కూడా ప్రదర్శించబడింది. ఇది భారతదేశంలోనే అత్యంత చల్లదనం కలిగిన పరుపుగా పరిగణించబడుతోంది. ఇది 15 రెట్లు అధిక కూలింగ్ పవర్ కలిగి ఉంది. ఇందులో ప్రత్యేకమైన కూల్‌టెక్స్ సిస్టమ్ ఉంటుంది. దీని ధర రూ. 2.78 లక్షల నుండి రూ. 4 లక్షల వరకు ఉంటుంది.

## 7వ హైదరాబాద్ జ్యువెలరీ పెర్ల్ & జెమ్ ఫెయిర్ 2025 ప్రారంభం



**శేరిలింగంపల్లి,మే 09 (ప్రజాజ్యోతి) :** ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా నిర్వహించిన 17వ హైదరాబాద్ జ్యువెలరీ పెర్ల్ & జెమ్ ఫెయిర్ ఇవాళ హైదరాబాద్ హైటెక్స్‌లోని హాల్ 4లో ప్రారంభమైంది. దక్షిణ భారతదేశంలో అత్యంత ముఖ్యమైన బి2బి ఆభరణాల వాణిజ్య వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది. దేశ విదేశాల నుంచి వేలాది మంది ఆభరణాల వ్యాపారులు, డిజైనర్లు, తయారీదారులు మరియు రిటైలర్లు ఒకే వేదిను పంచుకున్నారు. రాబోయే దీపావళి పండుగ మరియు పెళ్లిళ్ల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని నగల కొనుగోళ్లు జరగనున్నాయనేది సుస్పష్టం. 8 వేల మందికి పైగా వ్యాపారులు వస్తారని అంచనా వేస్తున్న హెచ్ జె ఎఫ్ 2025, భారతదేశ రత్నాలు ఆభరణాల పరిశ్రమ యొక్క ఉత్సాహాన్ని నిలకడను ప్రతిబింబిస్తుంది. అలా ఈ కార్యక్రమం ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తోంది. భారతదేశంలో ఆభరణాల వ్యాపారం ఎంత

**దక్షిణ భారతదేశంలో ఆభరణాల విప్లవం**

బాగా జరుగుతుందో ఈ ప్రదర్శన చూపిస్తుంది. పెద్ద కంపెనీలతో పాటు కొత్తగా వస్తున్న వాళ్లు కూడా ఇక్కడ తమ డిజైన్లను, బ్రాండ్లను చూపిస్తారు. ప్రపంచంలో వస్తున్న ట్రెండ్స్‌కు తగ్గట్టుగా ఈ డిజైన్లు ఉంటాయి. దీప ప్రజ్వలన కార్యక్రమంతో ఈ ఆభరణాల పండుగ ప్రారంభమైంది. దీనికి కార్తీక్ రెడ్డి (భారత రాష్ట్ర సమితి జాతీయ మీడియా ప్యానలిస్ట్), వర్గీస్ అలుక్కా (జోస్ అలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్) వంటి ప్రముఖులు హాజరయ్యారు. వారితో పాటు జీజేసీ వైస్ చైర్మన్ అవినాష్ గుప్తా, హెచ్‌జేఎంఏ అధ్యక్షుడు మహేంద్ర టాయల్, హెచ్‌జేఎంఏ ఉపాధ్యక్షుడు ముఖేష్ అగర్వాల్, జేఏబీ అధ్యక్షుడు డాక్టర్ చేతన్ మెహతా, ట్విన్ సిటీస్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కైలాష్ చరణ్, తెలంగాణ బులియన్, జెమ్ %ఇ% జ్యువెలరీ ఫెడరేషన్ అధ్యక్షుడు జగదీష్ పర్షాద్ వర్మ, తెలంగాణ పాన్ బ్రోకర్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పరస్‌మల్ రాంకా, పోట్ మార్కెట్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ షెర్మల్ జైన్, ఏఓజె మేనేజింగ్ డైరెక్టర్ సుమేష్ వాధేరా, స్వార్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్ర జైన్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా సీనియర్ గ్రూప్ డైరెక్టర్ పల్లవి మెహ్రా ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా గ్రూప్ డైరెక్టర్ పంకజ్ షెండే కూడా పాల్గొన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ ఆభరణాల పండుగకు హైటెక్ సిటీ జ్యువెలరీ



సంఘం, తెలంగాణ బులియన్ సంఘం, పాన్ బ్రోకర్ల సంఘం, పోట్ మార్కెట్ జ్యువెలరీ సంఘం సహకారం అందిస్తున్నాయి. ఈ కార్యక్రమం వల్ల దక్షిణ భారతదేశంలో ఆభరణాల వ్యాపారం బాగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి కొనుగోలుదారులు ఇక్కడికి వచ్చి పెళ్లిళ్ల కోసం, పండుగల కోసం కావాల్సిన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆభరణాల కొనుగోలులో దక్షిణ భారతదేశం వారికి చాలా ముఖ్యమైన ప్రదేశం. ఈ ఫెయిర్‌కు విదేశాల్లోనూ మంచి స్పందన వస్తోంది. అందుకే ఇక్కడ 3 వేలకు పైగా వ్యాపార సమావేశాలు(%జె2జె%) ఏర్పాటు చేశారు. దీనివల్ల భారత్‌లోని వ్యాపారులతో పాటు విదేశీ వ్యాపారులు కలిసి పనిచేయడానికి, వ్యాపార ఒప్పందాలు చేసుకోవడానికి అవకాశం లభించింది.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి-సిఐటియు

- కార్మికుల కడుపుమంట, ఎంత ఆక్రోసించిన పట్టని మున్సిపల్ ఉన్నతాధికారులు
- మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాల చెల్లింపు బాధ్యత ప్రభుత్వమేవహించాలి!
- రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో మున్సిపల్ ఉన్నతాధికారుల వివక్ష!!
- సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్



**కుత్బుల్లాపూర్ మే 9(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల మార్చి నెల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రగతి నగర్‌లోని నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఏప్రిల్ మాసంలో 28వ తేదీ పెండింగ్ వేతనాలపై మున్సిపల్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఆ సందర్భంగా కమిషనర్ ప్రమేయంతో మేనేజర్ పవన్ కుమార్ ధర్నాను ఉద్దేశించి పెండింగ్ వేతనాలు మే రెండవ తేదీ మార్చి ఏప్రిల్ 2 మాసాల వేతనాలు చెల్లిస్తామని వాగ్దానం చేశారన్నారు. ధర్నా అనంతరం మేనేజర్ చర్చించినప్పుడు ట్రెజరీకి పంపిన మార్చి నెల చెక్కు ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉన్నదని ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో అప్రూవల్ అయిన తర్వాతనే వేతనం వస్తుందని చెప్తున్నార న్నారు. ధర్నా రోజు చెక్కు క్యాన్సిల్ చేసి ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కనీసం ఏప్రిల్ నెల వేతనం కూడా పూర్తిగా కార్మికులందరికీ అందలేదు. ఈ విషయమై మేనేజర్ స్పందిస్తూ హెచ్డిఎఫ్సి బ్యాంకులో మున్సిపల్ నిధులు ఉన్నప్పటికీ బ్యాంకు అధికారులు కార్మికులకు జమ చేయడంలో ఆలస్యం అవుతుందన్నారు. ఈ విషయమై వెంటనే ప్రభుత్వ బ్యాంకుకు నిధులు మల్లించాలని యూనియన్ గా కోరడమైనది. ఇది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం మా పరిధిలో లేదని చెప్పారన్నారు. కార్మికుల గ్రూపులకు సంబంధించి అకౌంట్స్ను యాక్సిస్ బ్యాంకుకు మార్చి ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మార్చి నెల వేతనం చెల్లింపులు మేము చేయగలిగినది ఏమీ లేదని మేనేజర్ పవన్ కుమార్ వెల్లడించడమైనది. కావున వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు పెండింగ్ వేతనాల విషయమై సమస్యను పరిష్కరించి కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఫైనాన్స్ లోని ఉన్నతాధికారులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల చెక్కులను మాత్రమే అప్రూవల్ చేయకుండా వేతనాలు సమయానికి చెల్లించకుండా ఎందుకు వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులందరూ ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీ సామాజిక తరగతులకు సంబంధించిన వారిని గుర్తు చేశారు. కావున వెంటనే కార్మికుల కడుపు మంట ఆక్రోసాన్ని గుర్తించి ప్రభుత్వమే బాధ్యత వహించి మున్సిపల్ అధికారులు వెంటనే కార్మికుల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటీయూగా డిమాండ్ చేస్తున్నామన్నారు. పెండింగ్ వేతనాలు విషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులందరూ ఐక్యమై పోరాడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగశేషు చిన్న నరసింహ మహిపాల్ నాగయ్య నరసింహ శీను అలివేలు మనీ లక్ష్మీ నరసమ్మ మరియు తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి, మే 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డి పి అండర్ హైటెక్ సిటీ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్ రమణ,డిప్యూటీ సిటీ ప్లానర్ తులసిరామ్,ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ దీరజ్, ఎఈ యుగేందర్,టీపిఎస్ జీషన్ కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,సుభాష్,సాయి, రమేష్,శశి,పాములేటి యాదవ్,వంశీ,హరీష్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సి పి ఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలి

జగిత్యాల్ టౌన్,మే 9, (ప్రజాజ్యోతి)

జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు అధ్యక్షతన ప్రెస్ మీట్.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలపై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని అందించాలని, అదేవిధంగా ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, డి టెన్షన్ విధానాన్ని అమలు



చేస్తూ వయసును బట్టి తరగతి కాకుండా, సామర్థ్యాన్ని బట్టి ఏ తరగతిలో చేర్పించాలని నిర్ణయాధికారం ప్రధానోపాధ్యాయునికి ఉండే విధంగా అవకాశం కల్పించాలని, మధ్యాహ్న భోజనం నిర్వహణ బాధ్యతలు ప్రధానోపాధ్యాయుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు పరచాలని కోరారు అదేవిధంగా దేశంలో, దేశంపై జరుగుతున్న ఉగ్రదాడులకు అప్రమత్తంగా ఉంటూ సైనికులకు సైనిక కుటుంబాలకు మనో ధైర్యాన్ని అందించాలని కోరారు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు ఐల్నేని నరేందర్ రావు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక లావాదేవీలను వెంటనే విడుదల చేయాలని, కరువు భత్యాలను(డిఏ) వెంటనే చెల్లించాలని కోరారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ వేసవి సెలవులలో బదిలీలు, పదోన్నతులు చేపట్టి విద్యా సంవత్సరానికి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.సి పి ఎస్ విధానంలో రద్దుచేసి పాత పెన్షన్ విధానంను ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు నిర్వహించే శిక్షణ తరగతుల్లో వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల్లో కల్పించాలని జిల్లా విద్యాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గడ్డం మహిపాల్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరం విజయవంతం సందర్భంగా ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

జగిత్యాల్ టౌన్,మే 9, (ప్రజాజ్యోతి)

కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాద చర్యకు ప్రతీకార చర్యగా పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాల పై దేశ సైనికులు ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ముస్లింల





ప్రత్యేక ప్రార్థనల అనంతరం జగిత్యాల ముస్లిం సోదరుల తరపున భారత సైన్యానికి సెల్యూట్ చేస్తూ సీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మీర్ కాజిమ్ అలీ చైర్మన్ మైనారిటీస్ రైట్స్ ఫోరం తెలంగాణ, ముజీబుద్దీన్ ఐ ఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు, ముకస్సిర్ అలీ నేహాల్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ జగిత్యాల అధ్యక్షుడు,సలా ఉద్దీన్ మున్నా ఎత్తెహాద్ మిల్లత్ ఇస్లామీయ అధ్యక్షుడు మాట్లాడుతూ మరొక సారి భారత్ వైపు కన్నెత్తి చూస్తే ప్రపంచ పటం నుండే పీకి పారేస్తామని ఇప్పటికైనా పాకిస్తాన్ బుద్ధి తెచ్చుకోవాలని హెచ్చరిస్తూ దేశ సైన్యం పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే ప్రక్రియలో వారికి మరింత బలం చేకూరాలని ప్రతి ఒక్కరం మన భారత సైన్యానికి అండగా ఉందామని కోరారు.

## సీఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

జగిత్యాల, మే 9,(ప్రజాజ్యోతి):

జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన గిద్దె రాజయ్య కూతురు స్వేచ్ఛ వినికి సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందిపడుతూ ఉండగా గ్రామ మాజీ సర్పంచ్ చందా రజిత శేఖర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి స్వేచ్ఛ వినికిడి సమస్యను తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా హైదరాబాద్ కోటి ఈఎన్టీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 8 లక్షల రూపాయల ల్ఓసి నీ స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు శుక్రవారం రోజు జగిత్యాలలో అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.వెంటనే స్పందించి 8లక్షల ల్ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్యే కి స్వేచ్ఛ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ్ల జగదీష్ మహేశ్వర్ రావు ప్రభాత్ సింగ్ ఠాగూర్ ఏనుగుల రాజు రవి శంకర్ జంగిలి శశి తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్ లో ధైర్యంగా పోరాడుతున్న సైన్యానికి మద్దతుగా శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో 108 మహిళలచే ప్రత్యేక కుంకుమ పూజలు

### 108 మంది మాతలచే ప్రత్యేక కుంకుమ పూజ.. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

జగిత్యాల టౌన్,మే 9, (ప్రజాజ్యోతి)







జగిత్యాల పట్టణంలోని స్థానిక చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శుక్రవారం రోజున సప్తమ బ్రహ్మోత్సవములు రెండవ రోజుల భాగంగా శుక్రవారం రోజున ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ప్రత్యేక నిత్య అభిషేకములు భక్తుల నడుమ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఫహల్గంలో జరిగిన 30 మంది మృతి చెందిన కుటుంబాలకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి స్వామివారిని వారి వారి కుటుంబాలను చల్లగా చూడాలని చూడాలని వారికి అను ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ సూర్య భగవానున్ని ప్రత్యేకంగా భక్తులు వేడుకున్నారు. తదుపరి 10:30 నిమిషములకు కుంకుమ పూజలు ప్రారంభించారు

ఈ కుంకుమ పూజ ముఖ్య ఉద్దేశం "ఆపరేషన్ సిందూర్ "లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా.నేడు సూర్య దేవాలయంలో ప్రత్యేక పూజలు 108 మాతలచే కుంకుమార్చన నిర్వహించారు, అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ భోగ శ్రావణిచే లక్కి డీప్ డ్రా 5 గురు మాతలను సెలక్ట్ చేసి వారికి బహుమతులు ప్రదానం చేసారు. ఇట్టి బహుమతులను గెలుపొందిన వారికి భారతాల గీతా సాగర్ వారి ఆధ్వర్యంలో గెలుపొందిన వారికి బహుకరించారు ఈ కార్యక్రమం అనంతరం విచ్చేసినటువంటి ముఖ్య అతిథులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతు ప్రతి శుక్రవారం జరుగు చున్న, కుంకుమ పూజలో అందరు పాల్గొనాలని కొరారు, అలాగే ఉత్సవాలలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి వారము జరుగుతున్న కుంకుమ పూజకు అవసరం అయ్యే పూజా పూజా సామాగ్రి మొత్తం ఉచితముగా ఆలయం వారు సమకూర్చుడము చాలా విశేషమైనది. కార్యక్రమం అనంతరము చేసినటువంటి భక్తులకు అలాగే కుంకుమ పూజలో పాల్గొన్న మాతలకు సుహాసినిలకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ %ఒ% చైర్మన్. డాక్టర్.వడ్లగట్ట రాజన్న,అధ్యక్షులు పాలెపు శంకర్, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ఉపాధక్షులు డాక్టర్ గుడిసె వెంకటరాజం, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్ ధర్మకర్త భారతాల రాజసాగర్ ఆలయ అర్చకుల చిలుకముక్కు నాగరాజు,చిలుక ముక్కు విష్ణు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత వడ్లగట్ట స్వాతి పాలెపు అరుణ భారతాల గీత, జయశ్రీ భారతి, పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడకన సాగుతున్న ధాన్యం కొనుగోళ్ళు

కోనరావుపేట: మే.9(ప్రజా జ్యోతి)

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు తీవ్ర



అవస్థలు పడుతున్నరాని కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే తరలించాలని బిజెపి మండల అధ్యక్షులు మిరియాల్కర్ బాలాజీ అన్నారు మండల కేంద్రంలోని నిమ్మ పెల్లి క్రాస్ రోడ్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో 40 నిమిషాల సేపు రాష్ట్ర రోకో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ వెంటనే స్పందించి దాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రతిరోజు లారీలను పంపించి వెంటవెంటనే ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్రాలకు లారీలను తరలించాల్సిన కాంట్రాక్టర్ వారికి సంబంధించిన లారీలలో మాత్రమే ధాన్యాన్ని తరలించాలని వేరే వాహనాలను అనుమతించవద్దని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు చెప్పడంతో ఇతర వాహనాలు రాక ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోనే మూలుగుతున్నాయని తెలిపారు అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లోని తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు

అకాల వర్షల వల్ల ధాన్యం తడిచి రైతన్నలు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బిజెపి పార్టీ శ్రేణులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు ఇందులో కొనరావుపేట మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం కొనరావుపేట మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్ మాజీ సర్పంచులు బాపురెడ్డి అనిల్ సురేష్ నాయకులు సుధాకర్ తిరుపతి నరసింగం మహిపాల్ విజయ్ శంకర్ జితేందర్ శ్రీనివాస్ మల్లేశం శ్రీను సుమన్ బాబు కార్యకర్తలు పాల్గొన్నారు

## భారత సైనికులు చేసిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ పై కోరుట్ల ముస్లింలు మద్దతుగా ర్యాలీ

కోరుట్ల మే 09 ప్రజాజ్యోతి ప్రతినిధి:

కాశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్తో పాటు పాక్లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిందని.ఈ సక్సెస్





భారత్ సైనికులకు అంకితమని కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వార్ సిద్ధిక్ అన్నారు. భారత సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా శుక్రవారం కోరుట్ల పట్టణం లోని కార్గిల్ చౌక్ వద్ద భారత్ –పాక్ మధ్య జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిస్తున్న శౌర్యానికి సంఘీభావం తెలుపుతూ నిర్వహించారు.ఈ సందర్భంగా వసీం,నయీమ్, సయ్యద్ ఫహీమ్,లుమాట్లాడుతూ..పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో దేశ రక్షణకు ఇది కీలకమైన అడుగని పేర్కొన్నారు. ఆర్మీ వీరులు ధైర్య సాహసాలకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ నిలుస్తుందని మునుముందు భారత సైన్యం తీసుకునే చర్యలు ఉగ్రవాదుల గుండెల్లో భయాం పరిగెత్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ముస్లిం మత పెద్దలు నాయకులు యువకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల ఐకమత్యాన్ని చాటడానికి హిందూ ఎక్తా ర్యాలీ

### బిజెపి మండలాధ్యక్షులు మొగిలి మహేష్

చొప్పదండి ,మే 9 ( ప్రజా జ్యోతి):

ఈనెల 22వ తేదీన కరీంనగర్ వైశ్య భవన్ వద్ద సాయంత్రం



నాలుగు గంటలకు ప్రారంభమయ్యే హిందూ ఏక్తా యాత్రలో ప్రతి హిందూ బంధువు పాల్గొని విజయవంతం చేయాలని దేశ వ్యతిరేక శక్తులకు సరైన సందేశం పంపాలని మొగిలి మహేష్ విజ్ఞప్తి చేశారు.

చొప్పదండి పట్టణంలో హిందూ ఏక్తాయాత్ర విజయవంతం కొరకు శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించి అనంతరం హిందూఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూకేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ముఖ్యఅతిథిగాహాజరవుతున్న ఈ హిందూ ఏక్తా యాత్ర కుల మతాలకు అతీతంగారాజకీయ భేదాలకు అతీతంగా జరగబోతుందని తెలిపారు.ఈ ర్యాలీలో కేరళ తదితర ప్రాంతాలకు చెందినకళాకారులు స్వచ్ఛందంగా కళా ప్రదర్శన నిర్వహించబోతున్నారనిచెప్పారు. హిందూ బంధువులు సకుటుంబ సపరివార సమేతంగా హాజరై ఇట్టి కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు.మొన్న పహెల్గంలో హిందువుల పైన జరిగిన అమానుష దాడి ఈ దేశంలో మొదటిది కాదని అలాగే చివరిది కూడా కాదని పేర్కొన్నారు. ఒక దేశంలో మెజారిటీ మతస్తులపై దాడులు జరగడవిడ్డూరమని, హిందువులలో ఐక్యత వృద్ధి చెందితేతప్ప ఇలాంటి తీవ్రవాద సంఘటనలు వాటి యొక్క మద్దతు దారులు వెనక్కి తగ్గరని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య, సీనియర్ నాయకులు విలాసాగరం అంజయ్య, కళ్లెం జగన్మోహన్ రెడ్డి, ఓల్లాజి వెంకటస్వామి, ముదిగంటి దుసంత రెడ్డి దామెర మధుసూదన్ రెడ్డి జక్కుల శంకర్ పెద్ది వీరేశం ఎడ్ల సురేష్ ముద్దం చందు బద్దనపల్లి రాజేందర్, గుండె వెంకటేష్, కొమ్ము రమేష్ చుక్క శ్రీకాంత్ ఓరుగళ్ళ తిరుపతి ఊరదు విటల్, జక్కుల అంజయ్య, చాతర్ల శ్రీనివాస్ కుక్కల అంజయ్య, కుక్కల బాబు, అమన గంటి మహేష్ , కార్తీక్, తమ్ముడి రాజు ఇరుకుల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడిగా బందెల సంపత్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 9:



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామానికి చెందిన కళాకారుడు బందెల సంపత్ ను తెలంగాణ ఉద్యమకారుల జైంట్ యాక్షన్ కమిటీ కళాకారుల సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు ఈయన ఎన్నిక పట్ల జిల్లా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బందెల సంపత్ మాట్లాడుతూ నా ఎన్నికకు కృషిచేసిన జిల్లా కమిటీకి సహకరించిన మండల కళాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు కళాకారుల కొరకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తా అన్నారు

## యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధన

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష... రామగుండం ఐటీఐ కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –09:



యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధనకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఏటీసీ సెంటర్ నీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన ఐటిఐ కేంద్రాలలో ప్రభుత్వం ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేస్తుందని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఆధునిక విద్యా బోధన చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఏ.టి.సి కేంద్రంలో ఈ యంత్రాల అమరిక పనులను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ఐటిఐ లో అందుతున్న విద్యాబోధన వివరాలను కలెక్టర్ విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ ఈ.సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 4 నెలల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలి

## ఈ సంవత్సరం రైతుల పంటలకు గోదావరి జలాలు అందించాలి
## ద్విచక్ర వాహనంపై పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల
## 5 నియోజకవర్గాలకు సాగుకు గోదావరి జలాలు అందించడమే లక్ష్యం

సత్తుపల్లి, మే9, ప్రజాజ్యోతి: రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళీ



శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మండల పరిధిలోని యాతాలకుంట గ్రామాలు నిర్మిస్తున్న సీతారామ టన్నెల్ పనులను శుక్రవారం పరిశీలించారు. సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి. పాటిల్ లు, అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేసుకొని రాబోయే వానాకాలం దుమ్ముగూడెం ఆనకట్టకు గోదావరి నీరు రాగానే వైరా ప్రాజెక్టుకు, పినపాక నియోజకవర్గం తుమ్మలపల్లి వద్ద మారేడుపాక ఎత్తిపోతల పథకం ప్రారంభించి 25 వేల ఎకరాల ఆయకట్టు, కొత్తగూడెం నియోజకవర్గంలో యూటిలు ఏర్పాటు చేసుకొని అన్ని చెరువులకు నీళ్ళు వదిలేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ 1.8 కిలోమీటర్లకు గాను 1.2 కిలో మీటర్లు పూర్తయిందని, పెండింగ్ ఉన్న 600 మీటర్ల పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని, అవసరమైతే మరో నిచ్చెన పెట్టుకోవాలని, అప్పటి లోపు అవసరమైన అక్విడెట్ లు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ



అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు. వానాకాలం పంట సమయంలో గోదావరి జలాలు రైతులకు ఉపయోగపడాలని, ప్రభుత్వం రాజీవ్ కెనాల్, యాతాలకుంటపై చేసిన ఖర్చు సద్వినియోగం కావాలని అన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు సస్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో ఈ ప్రాజెక్టు చేపట్టామని, దీనిని పూర్తి చేయాలని అన్నారు. సత్తుపల్లి, పినపాక, మధిర, వైరా, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సాగునీరు అందాలని అన్నారు. వైరా ప్రాజెక్టు క్రింద లక్ష 30 వేల ఎకరాల ఆయకట్టుహాస్థిరీకరణ జరుగుతుందని అన్నారు. నాగార్జునసాగర్ నీళ్లు రాకపోయినా రైతులకు ఇక ఇబ్బంది ఉండదని అన్నారు. సీతారామ ప్రధాన కాలువ శుభ్రం చేయాలని, నీరు వదిలితే త్వరగా వైరా ప్రాజెక్టులోకి నీళ్లు వెళ్లేలా చూసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు వచ్చిన కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు. ప్రతి సమస్య వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అటవీ అభ్యంతరాలు, భూసేకరణ, లీగల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ద్విచక్ర వాహనంపై టన్నెల్ మొత్తం పనులను పరిశీలించి, సీతారామ టన్నెల్ మొత్తం కలియతిరిగినారు. ఈ కార్యక్రమంలోహౌసింగ్రేషన్ సిఇ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు తమ్మిన రవి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎంఓ ను కలిసిన ఐఎన్టియుసి నేతలు

ఇల్లందు, మే 9, ప్రజాజ్యోతి : ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ అనుమతితో శుక్రవారం నూతనంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కిరణ్ రాజ్ కుమార్ ను ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ గోచికొండ



సత్యనారాయణ ఆధ్వర్యంలో నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహబూబ్, మైన్స్ కమిటీ సభ్యుడు పాలెపు సత్యనారాయణ, కొత్తగూడెం కార్పొరేట్ హాస్పిటల్ ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ మూల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సునీత రావు జన్మదిన వేడుకలు

ఇల్లందు, మే 9, ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు జన్మదిన వేడుకలను శుక్రవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీలోని కార్మిక వాడలో మహిళల సమక్షంలో జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోచికొండ శ్రీదేవి మాట్లాడుతూ సునీత రావు ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా చూడాలని ఆకాంక్షించారు. సునీత రావు మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా 2వ సారి ఎన్నికై మహిళలను అన్నిరంగాల్లో అగ్రభాగాన ఉండేలా కృషి చేయడం జరుగుతుందని, దానికి రాష్ట్ర ప్రభుత్వం సైతం అండగా ఉండడం గొప్ప విషయమన్నారు. దేశం, రాష్ట్రంలో మహిళలకు రక్షణ, అన్ని హక్కులు రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నేతలు బి. విజయలక్ష్మి, షైన్, రామా, లావణ్య, సోనీ, సన తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో ఆహారం అందించాలి

ఇల్లందు, మే 9, ప్రజాజ్యోతి: వైద్యశాలలోని రోగులకు నాణ్యతతో ఆహారం అందించాలని టాస్క్ ఫోర్స్ అదనపు డైరెక్టర్ శశీ శ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఈ. తిరుపతి లు కోరారు.







శుక్రవారం టాస్క్ ఫోర్స్ బృందం ఇల్లందు ఏరియా వైద్యశాలను సందర్శించారు. రోగులకు అందించే ఆహార సేవలను బృందం తనిఖీ చేయడం జరిగింది. డెలివరీకి సంబంధించి వార్డులలోని రోగుల నుండి నేరుగా అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని వార్డులు, ఆసుపత్రి పరిసరాలను సమగ్రంగా తనిఖీ చేశారు. మరింత మెరుగుదల కోసం డైట్ సూపర్వైజర్, కుక్కు పలు సూచనలు చేసి, డైట్ సూపర్వైజర్ పనితీరును ప్రశంసించారు. ఆహార సేవలను క్రమం తప్పకుండా పర్యవేక్షించేలా ఆర్ యంఒ డా. రామ్ నివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ లకు సూచించారు. అన్ని వార్డులలో డైట్ పుస్తకాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం అదేవిధంగా వైద్యశాలలో అందుతున్న సేవలు, వసతుల గురించి సూపరిండెంట్ డా. హర్షవర్ధన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు శ్రీవెంకటేశ్వర స్వామి అభివృద్ధికి రామా శ్రీను వితరణ

### రూ. 2లక్షల వ్యయంతో దేవాలయం అభివృద్ధికి సాయం
### నాగేంద్ర స్వామి పుట్ట వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కూసుమంచి, మే 9, ప్రజాజ్యోతి: చిన్న తిరుపతిగా పేరుగాంచిన జీళ్ళచెరువు శ్రీవేంకటేశ్వర స్వామి



దేవాలయం అభివృద్ధికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ప్రముఖ వ్యాపారవేత్తలు నాగండ్ల వెంకటేశ్వరరావు, బైరిశెట్టి రమేష్ కలిసి రూ. 2లక్షలను వితరణ చేశారు. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మినారాయణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రామా శ్రీను ను కలిసి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని కోరగా, వెంటనే స్పందించిన రామా శ్రీను, వారి మిత్రులు దేవాలయం అభివృద్ధికి సహకరిస్తామని హామినిచ్చారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం దేవాలయంకు వచ్చిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ఆలయం పరిధిలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద అభివృద్ధి పనులు చేస్తామని హామినిచ్చారు. ఈ మేరకు శుక్రవారం దేవాలయం అవరణంలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద స్లాబ్ నిర్మాణానికి, సమీప ప్రాంతం అభివృద్ధి పనులకు రామా శ్రీనివాస్, వారి స్నేహితులు నాగండ్ల వెంకటేశ్వర్లు, బైరిశెట్టి రమేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేయగా,



చైర్మన్ భర్త లక్ష్మినారాయణ, దేవాలయం జూనియర్ అసిస్టెంట్ మురళీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామా శ్రీనివాస్ మాట్లాడుతూ మా చిన్ననాటి నుంచి జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను దర్శనం చేస్తూ, ఆ దేవుని పేరుతో ఎదిగామని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతుగా నా స్నేహితులతో కలిసి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉ ందన్నారు. భవిష్యత్ లో కూడా దేవాలయం అభివృద్ధికి సహకరిస్తామని హామినిచ్చారు. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మినారాయణ మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి సహకరిస్తున్న రామా శ్రీనివాస్ కి, వారి స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఆలయ డైరెక్టర్ బాలబోయిన శ్రీనివాస్, గ్రామస్థులు వేముల యాదగిరి, చిన్నపొంగు శ్రీను, అర్చకులు రాధాకృష్ణ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము

పాల్వంచ(రూరల్), మే 09,ప్రజా జ్యోతి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం,కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి) నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశముల మేరకు ఆపరేషన్ సింధూర్లో భారత



సైనికులు విజయవంతం కావాలని కాంక్షింస్తూ శుక్రవారంను పురస్కరించుకొని అమ్మవారికి వంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడింది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్ కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబాపెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్ చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్ లు ఇవ్వక 1818 మందికి ఆగిన సింగరేణి పెన్షన్ లు

కొత్తగూడెం, మే 09, ప్రజాజ్యోతి : కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, కొత్తగూడెం రీజియన్ పరిధిలో సింగరేణి లో పని చేసి దిగి పోయిన కార్మికులు లైఫ్ సర్టిఫికెట్ లు ఇవ్వక పోవడం వల్ల 1818 మంది పెన్షన్ దారులకు సింగరేణి పెన్షన్ ఆగిపోయిందని, సి.ఎం.పి.ఎఫ్ అధికారులు సంబంధించిన పెన్షన్ దారులకు లైఫ్ సర్టిఫికెట్ లు పొందే విధంగా తగు ప్రకటన చేసి పెన్షన్ ను తీసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉ ప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ శు క్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పని



చేసి దిగిపోయిన ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు గత సంవత్సరం మార్చి 8 వ తేదీ నుంచి కనీస పెన్షన్ రూ.1000 చెల్లిస్తున్నారని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం-2005 అనుసరించి గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్, కొత్త గూడెం రీజినల్ కమిషనర్ లకు లేఖలు వ్రాయడం జరిగిందని, అందుకు కొత్తగూడెం సీఎంపిఎఫ్ ప్రజా సమాచార అధికారి పంపిన లేఖలో కొత్తగూడెం సీఎంపిఎఫ్ రీజియన్ పరిధిలో 2134 మందికి కనీస పెన్షన్ రూ.1000, చెల్లిస్తున్నారని, కొత్తగూడెం సీఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నుండి 18,111 మంది కోల్ పెన్షన్ పొందుతున్నారని, ప్రతి నెల పెన్షన్ దారులకు రూ.20,06,15,726 చెల్లిస్తున్నారని, 1818 మంది పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించక పోవడంతో వారి పెన్షన్ నిలిచిపోయిందని వారిచ్చిన సమాచారం లో పేర్కొన్నారని ఆయన తెలిపారు. ఈ సమాచారం ఇచ్చిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ కొత్తగూడెం అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ లు సమర్పించని 1818 మంది పెన్షన్ దారులు ఆన్ లైన్ లో జీవన్ ప్రమాణ్ పత్రాన్ని సి.ఎం.పి.ఎఫ్ అధికారుల కు సమర్పించి పెన్షన్ పొందాలని ఆయన సూచించారు.

## ఫాసిజం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
### సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలి
### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ఫాసిజం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉ




ద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్‌రావు మాట్లాడుతూ ఫాసిజం సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా, శ్రామిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. హిట్లర్ ఫాసిజాన్ని 1945 మే 9 సోవియట్ యూనియన్ ఎర్రసైన్యం ఓడిరచింది అని అన్నారు. ఫాసిజం మానవాళికి అత్యంత ప్రమాదకరం అన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ కి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పూర్తి చేయకుండానే ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో గోదావరి జలాలు అందించామని మంత్రులు ప్రచారం చేస్తున్నారని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు మరో 19 వేల కోట్ల రూపాయల మేరకు అవసరం అని ప్రభుత్వం ప్రకటించి బడ్జెట్లో కేవలం ఆరు వందల కోట్ల రూపాయలు కేటాయించారని అన్నారు. ఖమ్మం జిల్లాలో రుణమాఫీ నలభై శాతం రైతులకు చేయలేదన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన ధాన్యం, పండ్ల తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఏలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించాలని కోరారు. మే 19న దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతి సభలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావుతో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులకు అందని సంక్షేమ ఫలాలు

**ప్రభుత్వం మారిన మంజూరు కానీ రేషన్ కార్డులు,పింఛన్లు**
**రాజకీయ జోక్యంతో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు**
**ఆరు గ్యారెంటీలు అమలులో ప్రభుత్వం విఫలం**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
**వందలాదిమందితో ఎండిఓ కార్యాలయం ముందు సిపిఎం ధర్న**

భద్రాచలం టౌన్, మే 9, ప్రజాజ్యోతి : అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలు ఎండిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించి పార్టీ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో అన్ని వార్డులలో సర్వే నిర్వహించడం జరిగిందని వచ్చిన సమస్యలను ప్రజలను కదిలించి వారి సమక్షంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న పద్ధతుల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యం కారణంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావడం లేదని అనర్హులకు ఇల్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సొంత స్థలం లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఫించన్లు కొత్తగా ఇవ్వలేదని, ప్రభుత్వం మారిన అదే పరిస్థితి కొనసాగుతోందని నేటికీ కొత్త రేషన్ కార్డులు పింఛన్లు మంజూరు కాకపోవటం



దారుణమని అన్నారు. అనేకమంది పేదలకు ఫ్రీ కరెంటు, గ్యాస్ సబ్సిడీ అందడం లేదని అన్నారు. భద్రాచలం పట్టణం గోదావరి వరద ముంపుకు గురికాకుండా కరకట్ట ఎత్తు పెంచి పొడిగించి పటిష్ట పరచాలని అందుకు జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే,ఎంపీలు కృషి చేయాలని అన్నారు. సుభాష్ నగర్ శివారులో పొడిగిస్తున్న కరకట్ట పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో శివారు కాలనీలలో కరెంటు స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్న పరిస్థితి ఉందని తక్షణమే కరెంటు స్తంభాలు వేయాలని అన్నారు. రామాలయం దగ్గరలో కరకట్టపై చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే పట్టణ శివారు ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి , పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఉస్తేలా జ్యోతి, నకిరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు, జీవనజ్యోతి, చాట్ల శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కోరాద శ్రీనివాస్, అజయ్ కుమార్, డి రాఘవయ్య, కొలగాని రమేష్, డి కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని అన్నారు.మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నదన్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధానమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకుపోవాలని.. ఎందుకంటే ఇది దేశానికి సంబంధించిన విషయమన్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎటు-వంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదని... చేయదు కూడా అని స్పష్టం చేశారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

మొదటిపేజీ తరువాయి..

అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర



ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు- తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు- ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు-బడి ఉండాలని సూచనలు చేసింది.

## పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

### విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ

న్యూఢిల్లీ,మే9(ప్రజాజ్యోతి): భారత్‌లోని ప్రార్థన స్థలాలనుపాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుంటోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రధానంగా గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం చేసిందని అన్నారు. అయితే దీనిని భారత్ తిప్పికొట్టిందని అన్నారు. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని, ఇది మరో పచ్చి అబద్ధమని ఖండించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని భారత నగరాలు, పౌర సదుపాయాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగింది. బఠిండా సైనిక స్థావరం లక్ష్యంగా డ్రోన్‌లు దూసుకొచ్చాయి. భారత సాయుధ బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచు కున్నారు. అదృష్టవశాత్తూ ఆ పాఠశాల మూసివేసి ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. దాయాది మరింత దిగజారిందనడానికి ఈ చర్యలే నిదర్శనం అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రస్తుత భద్రత పరిస్థితుల దృష్ట్యా కర్తార్‌పుర్ సాహిబ్ కారిడార్ సేవలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేసినట్లు- విక్రమ్ మిస్రీ తెలిపారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశం జరుగుతోందన్న ఆయన.. పాక్‌కు సంబంధించి భారత్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుందన్నారు. తదుపరి నిర్ణయం బోర్డు తీసుకుంటుందని చెప్పారు.

# జిల్లా అభివృద్ధిలో అన్ని పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి: జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, మే 9, ప్రజా జ్యోతి : జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని పరిశ్రమలు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలో ఎస్ సి ఏ , ఏడిపి, డి ఎం ఎఫ్ టి , సి ఆర్ ఎస్, పిఎంకె ఎస్ వై, ఆర్టికల్275, నాబార్డ్, టీ జి ఎఫ్ డి సి ద్వారా పురోగతిలో ఉన్న పనులు, చేపట్టనున్న పనులపై జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్, బి టి పి ఎస్, నవభారత్, ఐ టి సి, టీ జి ఎఫ్ డి సి పరిశ్రమల ప్రతినిధులు , సంబంధిత శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కేటాయించిన అన్ని రకాల నిధులను సద్వినియోగం చేసుకొని జిల్లా అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు వారు సి ఎస్ ఆర్ కింద ఎంత నిధులు మంజూరు చేస్తారో మే 15 లోపల నివేదికలు అందించాలని కలెక్టర్ కోరారు. దీని ద్వారా జిల్లాలో ఎక్కడ అభివృద్ధి చేయాలి అనేది ప్రణాళికలు రూపొందించవచ్చని తెలిపారు. పరిశ్రమలు తమ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పరిశ్రమలు కేటాయించే సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం, త్రాగునీరు , అంగన్వాడీల అభివృద్ధికి కేటాయిస్తామని తెలిపారు. పరిశ్రమలు కేటాయించే సి ఎస్ ఆర్ నిధులు 20 శాతం స్థానిక అవసరాలకు 80 శాతం ఇతర అవసరాలకు కేటాయిస్తామన్నారు. సి ఎస్ ఆర్ కింద పరిశ్రమలు గత సంవత్సరంలో మంజూరు చేసిన నిధుల వివరాలు తెలియజేయాలన్నారు. నవభారత్ వారు నిర్వహిస్తున్న వృత్తి, విద్య తరగతులపై విస్తృత ప్రచారం కల్పించాలని అదేవిధంగా నవభారత్ లో తయారయ్యే ఇటుకలు కేవలం 6 రూపాయలకే విక్రయిస్తున్నారని వాటిని ప్రభుత్వ కట్టడాలకు అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవడం ద్వారా నిర్మాణవ్యయం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. నవభారత్ పరిసర ప్రాంతాలైన జగ్గు తండా , ఎర్ర తండా అభివృద్ధికి , వారి త్రాగునీటి ఇబ్బందులను తొలగించడానికి 50 శాతం నిధులు కేటాయించాలన్నారు. సెక్షన్ 135 షెడ్యూల్ 7 ద్వారా పరిశ్రమలు తమ పరిధిలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ కోరారు.
టీ జి ఎఫ్ డి సి పరిధిలో అడవిలో వెదురు, సుబాబులు, ఇప్ప, కరక్కాయ, చింత, వేప, ఉసిరి విస్తృతంగా నాటడం ద్వారా గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 27 వేల ఎకరాల్లో టిటిసి సంస్థ కోసం జామ్ ఆయిల్ సాగు రైతులు చేపడుతున్నారని, కానీ ఆ జామాయిల్ ఆకుల ద్వారా ఆయిల్ తయారీ చేయడానికి రైతులకు అవగాహన కల్పించేలా ఐటీసీ సంస్థ వారు చర్యలు చేపట్టాలని అన్నారు.
దానికిగాను ఐటిసి సంస్థ ప్రతినిధి పైలెట్ ప్రాజెక్టుగా ఆకులు సేకరించి ఆయిల్ ఎంత పరిమాణంలో వస్తుందో పరిశీలించి అమలు చేస్తామని కలెక్టర్ కు తెలిపారు. ఆర్టికల్ 275 ద్వారా జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆపరేషన్ థియేటర్లు, మార్చురీలు తదితర నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ సి ఎ, ఏడిపి, నాబార్డ్, పి ఎం కె ఎస్ వై , నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిశ్రమల ప్రతినిధులకు జిల్లాలో ఆరు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 84 లక్షలు వ్యయంతో నిరుద్యోగ యువతకి ప్రభుత్వ ఐటిఐ ద్వారా వెల్డింగ్ పై శిక్షణ ఇచ్చి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఆస్పిరేషనల్ జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఫ్యాన్లు, లైట్లు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. వైద్య శాఖ పరిధిలో కేవలం ఒక్క రోజులోనే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరం ఉన్నచోట ఫ్యాన్లు బిగించామన్నారు. డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా జిల్లాలోని అన్ని అంగన్వాడి లలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో వారికి కావలసిన సౌకర్యాల కల్పనకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లు ఉన్నప్పటికీ చాలా చోట్ల మరుగుదొడ్లు లేవని, అదేవిధంగా అవసరమైనన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కాబట్టి అన్ని పరిశ్రమల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడపడానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని, సింగరేణి, నవభారత్, కేటీపీఎస్, బి టి పి ఎస్, ఐ టి సి పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమల్లోకి పౌర రక్షణ చట్టం

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ వెళ్లింది. 1968 పౌర రక్షణ నియమాలలోని సెక్షన్ 11, ఇతర అంశాలతో పాటు శత్రు దాడి జరిగినప్పుడు కీలకమైన సేవల నిర్వహణను నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తుంది. 1968లో భారత పార్లమెంటు ఆమోదించిన పౌర రక్షణ చట్టం శత్రు దాడులు లేదా విపత్తుల నుండి పౌరులు, ఆస్తులు, భారత భూభాగాన్ని రక్షించడానికి అవసరమైన చర్యలను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ చట్టాన్ని మే 24, 1968న ఆమోదించారు. యుద్ధం, బాహ్య దాడి, అంతర్గత అశాంతి, ఇతర శత్రు దాడుల నుండి పౌరులు, ఆస్తులు, భారత భూభాగాన్ని రక్షించడం ఈ చట్టం ఉద్దేశం. బ్లాక్‌అవుట్ చర్యలు, ప్రమాదకర పదార్థాల నిల్వ మరియు ఉపయోగం. వైద్య సహాయం, ఆహార సరఫరా, ఇతర అవసరమైన సేవలు , స్థానిక అధికారులను రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం వంటివి ఉన్నాయి. పౌర రక్షణ కార్ప్స్ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఒక కంట్రోలర్ నియమిస్తుంది. దాడి సమయంలో లైట్లను నియంత్రించడం, అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి



చర్యలు, జనాభాను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఖాళీ చేయించిన వ్యక్తులకు ఆశ్రయం కల్పించడం., శిక్షణ , సన్నద్ధత కోసం అభ్యాసాలు నిర్వహిస్తారు. ఈ అభ్యాసాల సమయంలో ఆస్తి లేదా వ్యక్తులకు నష్టం జరిగితే, పరిహారం చెల్లిస్తారు. ఈ రెగ్యులేషన్లు కార్ప్స్ సభ్యుల నియామకం, శిక్షణ, విధులను నిర్దేశిస్తాయి. సైనిక బలగాలు, పోలీసు, లేదా ఇతర నిర్దిష్ట సేవలలో లేని వ్యక్తులు సాధారణంగా అర్హులు అవుతున్నారు. %ఖీశీతీవాూ% ద్వారా దరఖాస్తు చేయాలి. నమోదు సమయంలో ప్రమాణం చేయాలి. విధి నిర్వహణ సమయంలో గాయాలు లేదా ఆస్తి నష్టం జరిగితే, నిర్ణీత పరిహారం చెల్లించబడుతుంది. సభ్యులు కనీసం రెండు వారాల నోటీసుతో రాజీనామా చేయవచ్చు. 1960లలో భారతదేశం బాహ్య దాడుల , అంతర్గత అశాంతుల నేపథ్యంలో, పౌర రక్షణ చర్యలను బలోపేతం చేయడానికి ఈ చట్టం తెచ్చారు. 1970లలో, ఈ చట్టం పౌరులను సమీకరించడంలో విజయవంతమయింది. కార్ప్స్ సభ్యులకు విధి సమయంలో గాయాలు లేదా నష్టం జరిగితే, నిర్దిష్ట నిబంధనల ప్రకారం పరిహారం ఇస్తారు. అయితే చట్ట ఉల్లంఘనకు 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా విధిస్తారు.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రైక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.




# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

మొదటిపేజీ తరువాయి..

కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు




వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు- పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్కానుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10న ప్రారంభ వేడుకల అనంతరం యువతులంతా 12వ తేదీ నుంచి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, హైదరాబాద్‌లోని చార్మినార్, లాడ్‌బజార్, వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయం, యాదగిరిగుట్ట, పోచంపల్లి, మహబూబ్‌నగర్‌లలో పర్యటించేలా ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రాంతాల్లో అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఇప్పటికే సిఎం రేవంత్ పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు.

## పాక్, భారత్ మధ్య సింధూ జలాల ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

ఈ బ్యాంక్ పాత్ర ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని బంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం బంగా భారత్‌లో పర్యటిస్తున్నారు. ఆయన ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. ఈ రోజు ఉత్తర్‌ప్రదేశ్‌తో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిశారు. అలాగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలో ఆయన మనదేశంలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు- వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులుగా ఉంది. సింధు నదితోపాటు- దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పంద నియమ నిబంధనలపై పునఃసమీక్ష జరపాల్సి ఉందని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. 1960లో ఒప్పందం కుదిరిన నాటికి, ఇప్పటికీ రెండు దేశాల జనాభాలో, తాగు, సాగు నీటి అవసరాలలో చాలా మార్పులు వచ్చాయనీ, పర్యావరణ, భౌగోళిక, రాజకీయపరంగా కూడా మార్పులు చోటు-చేసుకున్నాయని గుర్తుచేసింది. వాటిని పరిగణనలోకి తీసుకొని ఒప్పందాన్ని సమీక్షించాల్సి ఉందని భారత్ స్పష్టంచేసింది. అయితే, దీనిపై పాక్ మాత్రం వ్యతిరేకత వ్యక్తంచేస్తూ వస్తోంది. ఈ పరిణామాల వేళ తాజాగా పహల్గాం దాడితో ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.



## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967